

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 16 అక్టోబరు 2025 పేజీలు 8


### గత 2 సీజన్ల మాదిరిగానే ఖరీఫ్ 2025 - 26 సీజన్లో రైతులకు

## ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చెయ్యాలి

**- కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్:** గత రెండు సీజన్ల మాదిరిగానే ఖరీఫ్ 2025–26 సీజన్లో కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాల వారిగా కలెక్టర్లు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తక్షణమే చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపడినన్ని గన్ని సంచులు, తూకపు, తేమయంత్రాలు, టార్పలిన్‌లు అందుబాటులో ఉంచుకోవాల న్నారు, త్రాగునీరు, తదితరసౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వరి ధాన్యం తరలింపునకు సరిపడినన్ని లారీలను సమకూర్చుకోవాలని వివరించారు. సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, ముగించాలని చెప్పారు. వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సకాలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు వరి సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వాతావరణ పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులకు నష్టం వాటిల్లకుండా నిర్ణీత గడువులోగా వరిధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టర్లు స్వయంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తూ, కొనుగోలు ప్రక్రియ సరిగ్గా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. అలాగే మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో అక్టోబర్ చివరి వారంలో పంటలు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని ఆలోగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో దాదాపుగా 400 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఎక్కడా కూడా ఎటువంటి లోటు పాట్లు లేకుండా వరి కొనుగోలు ప్రక్రియను



మిగతా 2లో

## నేడు జిల్లాకు రానున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

**- గవర్నర్ సందర్శనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : ఎస్పీ. డి. జానకి**



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మహబూబ్‌నగర్ జిల్లాకు అధికారిక పర్యటనలో భాగంగా పాలమూరు యూనివర్సిటీ నందు జరగనున్న నాలుగవ స్నాతకోత్సవ కార్యక్రమం, కలెక్టర్ కార్యాలయం నందు జరుగనున్న అధికారిక కార్యక్రమాలలో పాల్గొన నున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్టు ఎస్పి. డి.జానకి తెలిపారు. బుధవారం పాలమూరు యూనివర్సిటీ ప్రదేశాన్ని సందర్శించి అంతరం హైటెక్ ఫంక్షన్ హాల్‌లో పోలీస్ సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చారు. "గవర్నర్ పర్యటన ఎంతో ప్రతిష్మాత్మకమైన దని,ప్రతి అధికారి నిబద్ధతతో విధులు నిర్వర్తించాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రజా రాకపోకలు,

మిగతా 2లో

### ర్యాలంపాడు పునరావాస కేంద్రంలో

## పెండింగ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు ఆదేశించారు
- పునరావాస కేంద్రంలో అన్ని సదుపాయాలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయబడుతున్నందున, గ్రామ ప్రజలు ఇక్కడికి వచ్చి ఇళ్లు నిర్మించి జీవితం కొనసాగించాలన్న కలెక్టర్, ఎమ్మెల్యే
- ఇందిరమ్మ ఇళ్లలో అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పిస్తామన్న కలెక్టర్ ఎమ్మెల్యే
- లే అవుట్ మ్యాప్‌ను పరిశీలించి, అన్నిపనుల వివరాలు, ప్రగతి పనుల పురోగతి గురించి చర్చించారు





**ధరూర్ సూర్యన్యూస్:** మండలపరిధిలోని ర్యాలంపాడు పునరావాస కేంద్రంలోని సదుపాయాలు కల్పించే అంశమై జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్, గద్వాల్ శాసనస భ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి గ్రామస్తులు, అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ర్యాలంపాడు గ్రామ ప్రజలు తమ భూములను అందజే యడం వలన, జిల్లాలో 1,80,000 ఎకరా లకు సాగునీరు అందించే 4 టీఎంసీ రిజ ర్వాయర్ నిర్మాణం పూర్తయిందని తెలి పారు. భూములు కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం పూర్తి బాధ్యతతో వాటిని పునరా సవ కేంద్రాలలో

మిగతా 2లో

### జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో వరి దిగుబడి

## 4.53 లక్షల మెట్రిక్‌టన్నుల అంచనా

- వరి కొనుగోలు ప్రక్రియకు జిల్లా యంత్రాంగం సిద్ధం
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** బుధవారం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో నుండి, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లు తో వానాకాలం ధాన్యం కొనుగోళ్ల పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి, అదనపు కలెక్టర్లు అమరేందర్, సంబంధిత శాఖల అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లోమంత్రులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఈ వానాకాలంలో 148.03 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించడం ద్వారా రాష్ట్రం స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే అత్యధిక రికార్డు నమోదు చేసింది. అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలో అధికారులు సక్రమంగా పర్యవేక్షణ చేయాలి. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలి. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు సరిపడా రవాణా వసతులు ఏర్పాటు చేయాలి. రైతులు ఎక్కడా నిరీక్షించకుండా చర్యలు తీసుకోవాలి. మౌలిక సదుపాయాల కోసం అవసరమైతే అదనపు ఖర్చులకు వెనకాడరాదని జిల్లాల కలెక్టర్లకు మంత్రులు సూచించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో వానకాలం ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 1,62,097 ఎకరాల్లో వరి సాగు జరిగిందని, 4,53,873 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి ఉండవచ్చని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బం దులు తలెత్తకుండా ముందస్తు

మిగతా 2లో

## ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చెయ్యాలి

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేసేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అందుకు తగ్గట్టుగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గతంలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు కలిగిన కేంద్రాల్లో మళ్ళీ ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు. ఎక్కడాకూడా రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని పేర్కొన్నారు. తూకపు యంత్రాలు, తేమ యంత్రాలు సరిగ్గా ఉన్నాయో లేదో సరి చూసుకోవాలని అన్నారు. టార్పలిన్‌లు, గన్ని సంచులు సరిపడిన్నని అందు బాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. లారీలు, కూలీల కొరత తలెత్తకుండా చూడాలన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడంలో ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని తెలిపారు.సమావేశంలో డిప్యూటీ కలెక్టర్లు రంజిత్ రెడ్డి, శ్రావ్య, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కాశీ విశ్వనాథ్, డిఎం జగన్, డిఆర్‌డిఓపిడి ఉమాదేవి, డిసిఓ రాణి, డిటిఓ మానస, వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు రానున్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

(మొదటి పేజీ తరువాయి)

వాహనాల పార్కింగ్, మరియు భద్రతా కట్టుదిట్టతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అనుమానాస్పద కదలికలు గమనించిన వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలి," అని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్.బి. రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్బీ డీఎస్పీ రమణా రెడ్డి, గిరిబాబు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, మహబూబ్‌నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, వన్‌టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మందిపల్లి గ్రామంలో పశువైద్యశాల లేక ఇబ్బంది పడుతున్న రైతులు

**ధన్వాడ సూర్యన్యూస్:** మందిపల్లె గ్రామంలో పశువైద్యశాల లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రైతులు పశువుల ఆరోగ్య సేవలు అందించేందుకు 3 కిలోమీటర్లు ధన్వాడకు నడుచుకుంటూ వెళ్లి పశువులకు చికిత్స అందిస్తు న్నారు. గతకొన్ని సంవత్సరాల క్రితం పశువైద్యశాలను కూల్చివే యడం జరిగిం ది. ఇప్పటికీకొత్త పశువైద్యశాలను నిర్మించలేకపో యారు. గ్రా మంలో పశు వైద్యశాల లేక పశువులు చనిపోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పశువైద్యశాల నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పి.ఎం.పి హాస్పిటల్ సీజ్

**గోపాలపేట సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని మూడు ఆర్ఎంపి హాస్పిటల్ తో పాటు వసరికల దవఖాన జిల్లా వైద్యాధికారులు బుధవారం సీజ్ చేశారు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అంతేగాక పీఎంపీ డాక్టర్ వాడిన సూదులు గ్లూకోజ్ బాటిల్స్ వనపర్తి రోడ్‌లో ఆర్అండ్‌బి రోడ్డు పైన వేశారని కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో స్పందించి హాస్పిటల్ తనిఖీ చేసి సీజ్ చేసినట్లు తెలిపారు.

## పల్లె గడ్డ గ్రామ శివారులో ఓపెన్ డ్రింకింగ్ పై కేసు నమోదు మరికల్ ఎస్సై రాము



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండలంలోని పల్లె గడ్డ గ్రామ శివారులో ఎస్సై రాము విసేబుల్ పోలీసింగ్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ పబ్లిక్‌లో మద్యం తీసుకుంటున్న వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ శివారులో పబ్లిక్ సేఫ్టీ, శాంతి భద్రతను కాపాడడం లక్ష్యంగా పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు ఇబ్బందులు కలిగే విధంగా మద్యం సేవిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎవరైనా ఆరుబయట మద్యం సేవిస్తే డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని కోరారు.

# పెండింగ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)



అందజేస్తోందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం రోడ్లు, త్రాగునీరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాము, గ్రామ పంచాయతీ భవనాలు, సబ్ సెంటర్లు, అంగన్వాడి కేంద్రాలు, దేవాలయాలు,చర్చిలు లాంటి అన్ని అవసరాలను లేఅవుట్ ప్లాన్ ప్రకారం ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని చెప్పారు. ప్రతి ప్లాన్‌కి అనుగుణంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. భూసేకరణలో 67 ఎకరాల 28 గుంటలు భూమిలో మొత్తం 823 ప్లాట్లను ఏర్పాటు చేయగా, ఇప్పటికే 695 ప్లాట్లును భూ నిర్వాసితులకు మంజూరు చేయడం జరిగిందని, సమస్యలు ఉన్న 5 ప్లాట్లను ఖాళీ ఉన్న ప్లాట్లలో మళ్లీ అందించడం జరుగుతుందని తెలిపారు. 78 ప్లాట్లలో నీరు నిలుస్తున్నందున, మట్టితో భర్తీ చేసే వాటిని లెవెల్ చేస్తామని తెలిపారు. అనుకూలంగా లేని మరో 14 ప్లాట్లను కూడా ఖాళీ ప్లాట్లలో మంజూరు చేయడం జరుగుతుందని, లేదా వాటికి సంబంధించిన నూతన భూసేకరణ కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ సమస్యలు, త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు లింక్ రోడ్లను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామానికి స్మశాన వాటికకు స్థలం కేటాయించడం జరుగుతుందని, అలాగే పెండింగ్‌లో ఉన్న షిఫ్టింగ్ చార్జీలను వెంటనే చెల్లించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాలో ఎక్కడా లేని విధంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈ గ్రామంలో 250 పైగా ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, మంజూరైన ప్రతి ఒక్కరు తమ ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం వారి ఖాతాల్లో నిధులు జమ అవుతాయని, అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించబడతాయని తెలిపారు. అర్హులైన వారికి రెండో విడతలో లబ్ధి పొందేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో ప్రభుత్వం ద్వారా అన్ని సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పించడం జరుగుతుందని, లబ్ధిదారులు ప్రతి ఒక్కరు తమ ఇళ్లు నిర్మాణాలను పూర్తిచేసుకుని సంతోషంగా, సౌభాగ్యవంతంగా జీవించాలని ఆకాంక్షించారు.

●గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, గద్వాల్ అభివృద్ధిలో ర్యాలంపాడు గ్రామం చేసిన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. రైతులు తమ స్వంత వ్యవసాయ భూములను త్యాగం చేయడం వలన, 4 టీఎంసీ రిజర్వాయర్ నిర్మాణం సాధ్యమై, దాని ద్వారా 1,80,000 ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందని పేర్కొన్నారు. రైతుల త్యాగాన్ని రాష్ట్రప్రభుత్వం ఎల్లప్పుడూ గుర్తుంచు కుంటుందని, వారికి తగిన గౌరవం, సదుపాయాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. గతంలో ముంపుకు గురైన ఆలూరు,చిన్నోనిపల్లి,నాగర్ దొడ్డి తదితర గ్రామాల్లో ఇప్పటికే అవసరమైన అన్ని రకాల సదుపాయాలు అందజేశామని తెలిపారు.ర్యాలంపాడు గ్రామానికి కూడా అదే విధంగా అన్ని వసతులు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ర్యాలంపాడు గ్రామంలో ఎక్కువ మంది ఇందిరమ్మ ఇళ్లకు అర్హులుగా గుర్తించి వారికి ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి కుటుంబం తమకు కేటాయించిన స్థలాల్లో ఇళ్లు నిర్మించుకుని, కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామాల్లో స్థిరంగా నివసించాలని సూచించారు. ఆర్ %ు% ఆర్ సెంటర్ లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందకూడదని, అధికారులందరూ ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు.ప్రజలకు పిలుపునిస్తూ, మీ సహకారంతోనే ఈ గ్రామం సమృద్ధిగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లేఅవుట్ మ్యాప్‌ను పరిశీలించి,అన్ని పనుల వివరాలు,ప్రగతి పనుల పురోగతి గురించి చర్చించారు. అనంతరం గ్రామ ప్రజలు తమ సమస్యల పట్ల జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యేకు వినతి పత్రాలను అందజేయగా, వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,ఆర్డీవో అలివేలు, తహసీల్దార్ నరేందర్, నీటి పారుదలశాఖ ఈ.ఈ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్ , పురుషోత్తం రెడ్డి ,సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు, నాయకులు కార్యకర్తలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 4.53 లక్షల మెట్రిక్‌టన్నుల అంచనా

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళికలతో జిల్లా యంత్రాంగం వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో షామియానా, తాగు నీరు, విద్యుత్ వసతి, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం యంత్రాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ధాన్యం తూకంలో పారదర్శకత పాటించాలని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు జరగాలని స్పష్టం చేసినట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం 17లోపు ఉంచి కేంద్రాలకు తీసుకురావాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచినట్లు వివరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని రవాణా సమస్యలు రాకుండా ఎక్కువ లారీలను వినియోగించేందుకు చర్యలు తీసుకున్నామని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందని చెప్పారు. కొనుగోలు ప్రక్రియ అనంతరం 48 గంటల్లో రైతులకు డబ్బులు చెల్లించేలా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని మిల్లర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నట్లు, ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369గా ధరలు నిర్ణయించబడ్డాయని మంత్రులుకు కలెక్టర్ తెలిపారు. వరి కొనుగోలు ప్రక్రియపై జిల్లాలో తానుఆకస్మిక తనిఖీలు చేపట్టి ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేలా కృషి చేయనున్నట్లు మంత్రులకు కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నరసింహారావు, డిఆర్డిఏ పిడి చిన్న ఓబులేసు, డిఎం సివిల్ సప్లై రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి సిరంజిత్ సింగ్, జిల్లా కోపరేటివ్ అధికారి, వ్యవసాయ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో బాలల పరిరక్షణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన జ్యోతి సూపర్వైజర్

**వనపర్తి టౌన్ సూర్యన్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలో పీర్ల గుట్ట ఒకటవ అంగన్వాడీ కేంద్రలో బాలలపరిరక్షణ కమిటీ (వీసీపీసీ) అవగాహనా కార్యక్రమం నిర్వహిం చారు. సుప్రవైజర్ జ్యోతి మాట్లాడుతు బాల్య వివాహ నిషేద చట్టం - 2006 ప్రకా రం అమ్మయికి 18 సం.లు అబ్బాయికి 21 సం.లు నిండిన తర్వాతనే వివాహనికి ఏర్పాటు చేసుకోవాలని ఇట్టి వయస్సు తక్కువగా ఉన్నవారికి వివాహం చేస్తున్నారా లేదా చేయడానికి ప్రయత్నిస్తున్నా అందుకు సహకరిస్తున్న వారి అందరిపైన కూడా బాల్యా వివాహ నిషేద చట్టం ప్రకారం సిఎంపీఓ కేసునమోదు చేస్తారు. గ్రామంలో బాల్య వివాహులు జరగకుండ బలలందరు బడికి వెళ్ళేలబలకార్మికులు లేకుండ బాలలపై ఎలాంటివేదింపులు జరగకుండఉండాలి. బాలలయొక్క అభిప్రాయాలలో విలువలను బాలల పరిరక్షణ కమిటి చర్యలు తీసుకునాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో (ఎఐఎస్) శ్రీనివాసులు రెడ్డి, స్కూల్ (హెచ్ఎం) వెంకటయ్య, వార్డు స్పెషల్ ఆఫీసర్ శివమ్మ, సుప్రవైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్స్ రామచంద్రమ్మ, సులోచన ఆయా ఉమాబాయ్ చిన్నారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.





## ఆర్డీఎస్ నీటి కొరకు జిల్లా కలెక్టర్‌ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**అలంపూర్ సూర్యన్యూస్:** జోగు లాంబ గద్వాల జిల్లా ఆర్డీఎస్ రైతులకు రబి పంటకు నీళ్లు అందుతాయ లేదా అని ఆందోళన పరిస్థితులలో ఉన్నారు. కావున అధికారులు చొరవతీసుకొని ఆర్డీఎస్ రైతులకు అవగాహన కల్పించి రైతులు నష్టపోకుండా ఏఏ పంటలు వేసుకోవాలి ఎంతవరకు నీళ్లు వదులుతామని దానిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారామి రెడ్డి గ్రంధాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ కిసాన్ జిల్లా అధ్యక్షుడు ఎనుముల నాగరాజు వడ్డేపల్లి మండల అధ్యక్షుడు బంగారు రామకృష్ణారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రామాపురం జగన్ గౌడ్ జిల్లా కార్యదర్శి యోగి రెడ్డి రాజోలు మండల అధ్యక్షుడు పులిపాటి దస్తగిరి ఐజ దేవేందర్ తనగల లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లను తొలగించండి - ట్రాక్టర్ వచ్చిన దారి ఇవ్వలేని పరిస్థితి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామం నుంచి ఉలిగేపల్లి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగాయని ఉలిగేపల్లి గ్రామస్తులు తెలిపారు. రోడ్డుపై వెళ్లే వాహనదారులకు కంపచెట్లు కంటికి తగిలే అవకాశం ఉందన్నారు. రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఉండడంతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు పెరిగి రోడ్డును కమ్మేస్తున్నాయి. ఈ దారి గుండా పోయే వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యను స్పందించి కంపచెట్లను తొలగించాలని గ్రామస్తులు కోరారు.

## బాల కార్మికులను బాల రక్షభవన్‌కు తరలించిన లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బి. శ్రీనివాసులు




**ధరూర్ సూర్య న్యూస్:** ధరూర్ మండల పరిధిలోని చింతరేవుల మరియు మన్నపురం గ్రామ పరిసరాల్లోని వ్యవసాయ పొలాల్లో తనిఖీ చేయగా పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించారు. వారిని ధరూర్ మండలం పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ, విద్యాహక్కు చట్టం మరియు బాల కార్మిక నిషేధ చట్టం ప్రకారం చిన్నారులు పనులకు వెళ్ళరాదని వారి తల్లిదండ్రులకు సూచించారు. తర్వాత 19 మంది బాల కార్మికులను బాల రక్ష భవన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బి. శ్రీనివాసులు మరియు చైల్డ్ వెల్ఫేర్ అధికారులు లక్ష్మీదేవి, దస్తగిరి పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**- ప్రభుత్వ భూముల రికార్డులపై కలెక్టర్ ఆరా**
**- ఆర్డీవో కార్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**
**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** బుధవారం సాయంత్రం ఆకస్మికంగా ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా పరిపాలనలో సమర్థతను పెంపొందించడమే కాకుండా, ప్రభుత్వ సేవలు ప్రజలకు వేగవంతంగా అందేలా చూడాలనే అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉద్యోగులను హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఉద్యోగుల హాజరు, సమయపాలనపై ఆరాతీశారు. విధిసమయానికి కార్యాలయానికి హాజరుకాని ఉద్యోగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ బాధ్యతలను అర్థం చేసుకుని, ప్రజల సేవలో నిబద్ధతతో వ్యవహరించాలని ఆయన సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా లేదా ఆలస్యంగా హాజరైన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టంచేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని అన్ని విభాగాలను సందర్శించి, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానం సక్రమంగా అమలవుతోందా లేదా అన్నది పరిశీలించారు. ఉద్యోగులు బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయడం తప్పనిసరి అని ఆయన గుర్తుచేశారు. పాత పద్ధతిలో నిర్లక్ష్యంగా హాజరు నమోదు చేయడం అనుమతించబోమని హెచ్చరించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సమయానికి, నిష్పాక్షికంగా అందించడం మనందరి బాధ్యత. ఉద్యోగులు విధిపట్ల కట్టుబడి ఉండాలని, నిర్లక్ష్యం, ఆలస్యాలు, అనవసర ఆలస్యం, చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ కార్యాలయ నిర్వహణ, ఫైల్ వ్యవస్థ, రెవెన్యూ రికార్డుల భద్రత, రిజిస్టర్ల నిర్వహణ విధానాన్ని సమీక్షించారు. ప్రజల పిటిషన్లు, దరఖాస్తులు, భూమి సంబంధిత వివాదాలు వంటి అంశాల పరిష్కారానికి సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉన్నాయా అని పరిశీలించారు. ప్రజలకు సకాలంలో సేవలు అందించే విధంగా అన్ని రెవెన్యూ విభాగాలు చురుకుగా ఉండాలని సూచించారు. నాగర్ కర్నూల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూముల వివరాల రికార్డులను కూడా పరిశీలించారు. భూ భారతిలో నమోదైన దరఖాస్తుల వివరాలు, భూమి పట్టాదారుల సమాచారాన్ని సమీక్షించారు. భూములపై వివాదాలు లేకుండా, రికార్డులు ఖచ్చితంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. భూముల రికార్డులు డిజిటల్‌గా అప్డేట్ చేయడంలో ఏమైనా లోపాలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. బిజినపల్లి, తాడూరు, తిమ్మాజిపేట, తెలకపల్లి, నాగర్ కర్నూల్ మండలాల పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను కూడా పరిశీలించారు. ఆయా మండలాల్లో భూ సంబంధిత పిటిషన్ల పరిష్కారం వేగవంతం చేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

# పదోతరగతి ఫలితాల్లో జిల్లాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**- విద్యార్థులు గణితంపై శ్రద్ధ వహించి బాగా చదివి మంచి మార్కులు సాధించాలి**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**- డిఎస్పీ ఉద్యోగం సాధించిన గోర్ల సుమశ్రీ ని అభినంధించిన కలెక్టర్**



వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ : రాబోయే పదో తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని హరిజనవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశమై పదో తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టులను, అటెండెన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు మంచి మార్కులు సాధించడం కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన గణిత పాఠ్యాంశాల పుస్తకాన్ని ఆవిష్కరణ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పదో తరగతి బోర్డు పరీక్షల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గణితంలో వెనకబడిన విద్యార్థులు మెరుగయ్యే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహించడం తో పాటుగా ముఖ్యమైన అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. వారం వారం నిర్వహించే పరీక్షల్లో విద్యార్థుల మెరుగుదల కనిపించాలని, బోధన ఇంకా మెరుగ్గా చేయాలని ఆదేశించారు. పదో తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థులు డ్రాప్ ఔట్స్ లేకుండా చూడాలని ఆదేశించారు. ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థులకు అభినందన జిల్లా కేంద్రంలోని హరిజన వాడకు చెందిన పలువురు ఉన్నత స్థాయికి చేరిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. గ్రూప్ 1 పరీక్షలో డిఎస్పీగా ఎంపికైన గోర్ల సుమశ్రీ, ఎంబీబీఎస్‌లో సీట్ సాధించిన ఎం దివ్య, నీట్‌లో ఉత్తమ ర్యాంక్ సాధించిన జీ ఉదీప్ లను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఉన్నంతంగా ఎదిగిన వారిని స్ఫూర్తి గా తీసుకుని విద్యార్థులు బాగా చదివి ఉన్నత శికరాలను అధిరోహించాలని సూచించారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని విద్యార్థులు బాగా చదవాలని సూచించారు. గతేడాది ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యారని అదేవిధంగా ఈ సారి కూడా ఫలితాలు ఉండాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ను పాఠశాల తరపున శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డిఈఓ అబ్దుల్ ఘని, గంధం నాగరాజు, ప్రధానోపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలలో పరిమితి మించి కూలీలను తరలించరాదు

**- పత్తి చేను పనికి పిల్లలను తీసుకువెళ్లితే చర్యలు**
**- జిల్లా ఏఎస్టియు, సిసిఎస్.సిఐ శంకర్**
**- బాకారం వద్ద వాహనాలను తనిఖీలు చేసిన పోలీసులు**



**లింగాల, సూర్యన్యూస్:** వాహనాలలో పరిమితికి మించి కూలీలగానీ, ప్రయాణికులను గాని తరలించరాదని వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు ఉంటేనే వాహనాలను వినియోగించాలని జిల్లా ఏఎస్టియు ,సిసిఎస్.సిఐ శంకర్, స్థానిక ఎస్సై వెంకటేష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని బాకారం గ్రామ సమీపంలో కోమటికుంట టీ రోడ్ దగ్గర బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా ఏఎస్టి యు, సిసిఎస్ శంకర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు ఫిట్నెస్ లేకపోవడం వల్ల తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని కాబట్టి వాహన యజమానులు వాహనాలకు సంబంధించి అన్ని జాగ్రత్త చర్యలు చేపడుతూ వాహనాలకు చెందిన అన్ని పత్రాలు వాహనంలో ఉంచాలని సూచించారు. వాహన డ్రైవర్లు లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. కండిషన్లో ఉన్నటువంటి వాహనాలు మాత్రమే రోడ్లపైకి రావాలని. ఇన్సూరెన్స్ ఫిట్నెస్ తప్పనిసరిగా ఉండాలన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను వాహనాలలో తరలించరాదని అదేశించారు. పిల్లలు పాఠశాలలో ఉండాలి తప్ప పత్తి చేలలో గానీ ఎటువంటి పనుల్లో ఉండరాదన్నారు. అదేవిధంగా షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలను ఎవరైనా వేధిస్తే వెంటనే షీ టీమ్ కు తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్న శాఖకు సహకరించి నేరాలు-ఘోరాల నిర్మూలనకు పాటుపడాలని కోరుతూ కమ్యూనిటీ పోలీసింగ్ విధానంపై అవగాహన కల్పించారు. 15 వాహనాలు తనిఖీలు నిర్వహించి అందులో పత్తి చేనుకు తరలిస్తున్న పదిమంది పిల్లలను విముక్తి కల్పించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఏఎస్టియు,సిసిఎస్, సిఐ శంకర్. లింగాల ఎస్సై వెంకటేష్ గౌడ్, షీ టీమ్ ఎస్సై రజిత. ఏఎస్ఐ విజయలక్ష్మి,ఏఎస్టియు జానకి రాములు,షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ పద్మ,వెంకటేష్, కోన్ ర్ ఎన్జీవో ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు, ఏరియా కోఆర్డినేటర్లు శ్రీనివాస్ యాదవ్, జాకీర్ హుస్సేన్, కమ్యూనిటీ మొబిలైజర్ కల్పన, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ప్రమీల, కానిస్టేబుళ్లు మధు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్ళపల్లిలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం ప్రారంభం

### - పాడి ఉత్పత్తి పెంపే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**ఉప్పునుంతల, సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండలం మామిళ్ళపల్లి గ్రామంలో పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ, నాగర్‌కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గ శాసనస భ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అచ్చంపేట నియోజకవర్గంలో పాడి ఉత్పత్తి పెరుగుదలకై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని గాలికుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిందని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వ సహకారంతో నెలరోజుల పాటు ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా కొనసాగనుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, గొర్రెల పెంపకం, పందుల పెంపకం వంటి అనుబంధ రంగాలపై దృష్టి సారించి లాభాలు పొందాలని సూచించారు. నియోజకవర్గంలో నల్లమల తూర్పుపొడ జాతి సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అదేవిధంగా పశువైద్య పాలిటెక్నిక్ కాలేజ్ స్థాపనకు సంబంధించి సంబంధిత మంత్రులతో చర్చలు జరుపుతున్నట్టు వెల్లడించారు.పాడి ఉత్పత్తిని గణనీయంగా పెంచేందుకు ఉప్పునుంతల మండలంలో పైలట్ ప్రాజెక్ట్ కింద క్యాటిల్ షెల్టర్స్ (పశు సంరక్షణ కేంద్రాలు) ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, మామిళ్ళపల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ వేముల నరసింహరావు, జిల్లా పశువైద్య %ు% పశుసంవర్ధక శాఖ అధికారి డా. బి. జ్ఞానశేఖర్, కాంగ్రెస్ నాయకులు కట్టా అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి, కాలువ గోవర్ధన్ రెడ్డి, మోహన్ గౌడ్, పశువైద్య అధికారులు డా. జి. ప్రవీణ్ కుమార్, డా. పి. వెంకటేశ్వర్లు, డా. బిచ్చమ్మ, డా. మహేశ్వరి, సిబ్బంది శ్రీను, కుమార్, వెంకటయ్య, మిరాజ్, హబీబ్, గోపాలమిత్ర సూపర్వైజర్ మురళీధర్ రెడ్డి, గోపాలమిత్రులు తిరుపతయ్య, అంజయ్య, శ్రీను, అలాగే గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## 17న జడ్చర్లలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం

- డీసీసీ అభ్యర్థి ఎన్నికపై అభిప్రాయాలను సేకరించనున్న అధిష్టానం
- అభిప్రాయాలను తెలుసుకోనున్న పార్టీ అబ్జర్వర్
- అన్ని ప్రాంతాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు తరలిరావాలి
- కాంగ్రెస్ పార్టీ వర్గాలకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పిలుపు



**జడ్చర్ల, సూర్యన్యూస్:** డీసీసీ అధ్యక్షుని ఎంపికపై అభిప్రాయసేకరణ కోసం ఈనెల 17 జడ్చర్లలో అన్ని మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలతో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికిపార్టీ పరిశీలకుడు కూడా హాజరు కానున్నా రని చెప్పారు. మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షుని ఎన్నికపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమౌతున్న నేపథ్యంలో ఈ విషయంగా పార్టీ వర్గాల అభిప్రాయసేకరణ కోసం పార్టీ అధిష్టానం ఈ సమావేశాన్ని నిర్వహిస్తోందని బుధవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. స్థానిక చంద్ర గార్డెన్స్‌లో 17వ తేదీ శుక్రవారం ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. బ్లాక్ ఏ, బ్లాక్ బీగా రెండు దశలుగా సాగే ఈ సమావేశం ఒకేరోజు పూర్తవుతుందన్నారు. బ్లాక్ఏలో ఉన్న జడ్చర్ల, మిడ్జిల్, ఊర్కొండ మండలాల పార్టీ నేతలు కార్యకర్తల సమావేశం ఉదయం 10 గంటల మధ్యాహ్నం 2 గంటల వరకూ జరుగుతుందని చెప్పారు. భోజన విరామం అనంతరం బ్లాక్‌బీలోని నవాబుపేట, రాజాపూర్, బాలానగర్ మండలాల సమావేశం మధ్యాహ్నం 3 గంటలకు మొదలవుతుందని వివరించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ మాజరు కావాలని అనిరుధ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి అన్ని గ్రామాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలను తీసుకొచ్చే బాధ్యత ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనేతలదేనని స్పష్టం చేసారు. ఈ సమావేశానికి జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి పార్టీ ప్రతినిధులు హాజరై డీసీసీకి మంచి నాయకత్వాన్ని సూచించాలని అనిరుధ్ రెడ్డి కోరారు.

## చదువుతో పాటు కళలలో రాణించాలి : ఏఎంఓ విద్యా సాగర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** విద్యార్థులు చదువుతో పాటు కళలలో రాణించాలని విద్యా శాఖ ఏఎం ఓ.విద్యా సాగర్ అన్నారు.బుధవారం విద్యాశాఖ,సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలు ఘన విజయవం తంగా జరిగాయి. జిల్లాలోని పలు ప్రభుత్వ, జెడ్పి, మోడల్ , కేజీబీవీ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రతిభను ఉజ్వలంగా ప్రదర్శించారు. ఈ పోటీల్లో విద్యార్థులు 11 విభిన్న థీమ్‌లలో పాల్గొని ప్రజా సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించారు. ప్రతి బృందం తమగ్రామీణ సంప్రదాయా లు, జానపద వేషధారణలు, సంగీతం, నృత్య చాతుర్యం తో ప్రేక్షకులను అలరించారు. వేదిక మొత్తం రంగుల హరివి ల్లు మాదిరిగా కళాకళలతో నిండిపోయింది.ఈ పోటీల్లో విజేతలుగా మొదటి బహుమతి డి. లావణ్య అండ్ గ్రూప్ ు పీఎం శ్రీ జెడ్‌పిహెచ్‌ఎస్ దామరగిద్ద, రెండవ బహుమతి కేజీబీవీ నర్వ,మూడవ బహుమతి ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల, నారాయణపేట గెలుచుకున్నారు.ప్రథమ బహుమతి గెలుచుకున్న బృందం రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. జిల్లా స్థాయిలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక సర్టిఫి కెట్లు అందజేదారు. ఏఎంఓ విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు తమలో దాగి ఉన్న కళానైపుణ్యాలను వెలికి తీయాలని అన్నారు. ఈరకమైన పోటీలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి, జీవిత ఒత్తిడిని అధిగమిం చే శక్తిని ఇస్తాయన్నారు. కళలు మానసిక వికాసానికి మార్గం చూపుతాయనీ అన్నారు. అలాగే విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రతిభ ప్రతిధ్వనించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఎచ్‌ఎం. హనీఫ్, ఉపాధ్యాయులు కనకప్ప, పర్వీన్ బేగం, లక్మన్, కథలప్ప పాల్గొన్నారు.

## గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఫౌజియా ఎన్నిక



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్రం గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ గా ఫౌజియా ను బుదవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఫౌజియా ప్రస్తుతం నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని బాలికల జూనియర్ కాలేజిలో మ్యాథ్స్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఫౌజియా స్వస్థలం కోడేరు గ్రామం ఈ సందర్భంగా ఆమెకు పదవి దక్కడం పట్ల బంధువులు మిత్రులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఫౌజియా మాట్లాడుతూ తనపై నమ్మకంతో పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ ద్వారా కృషి చేస్తాను అని అన్నారు. నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ ఈ సందర్భంగాకృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రంలోని జూనియర్ లెక్చరర్ల సమస్యల పరిష్కారం కోసం ఇంటర్ విద్య బలోపేతానికి కృషి చేస్తాను అని తెలిపారు.

## ముడా నిధులతో పల్లెలో అభివృద్ధి



**జడ్చర్ల సూర్యన్యూస్:** మూడా నిధులతో జిల్లా నియోజక వర్గంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. బుధవారం జడ్చర్ల మండలం కోడుగల్ గ్రామంలోని పోలవరం మక్తపల్లిలో 24 లక్షల మూడా నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు ప్రారంభించారు. అభివృద్ధి పనులను ప్రారంభించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే అనిల్ రెడ్డి గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ రఘుమా రెడ్డి, లక్ష్మారెడ్డి, రామస్వామి గౌడ్, నర్సిములు, బాలరాజ్ గౌడ్, సాయిరెడ్డి, సుధాకర్ రెడ్డి, బండ కృష్ణయ్య, రాంజీ నాయక్, వీరాస్వామి, సుధాకర్, శంకర్ నాయక్, చెన్నయ్య, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న టీజీ మహేష్



**కొత్తకోట రూరల్ సూర్య న్యూస్:** కొత్తకోట మండలం పాలెం గ్రామంలో రామనంతపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకా రుడు టీజీ మహేష్ ముదిరాజ్ చేస్తున సామాజిక కార్యక్రమాల్లో భాగంగా పాలెం గ్రామానికీ చెందిన పెద్ది నాగన్న గత నాలుగు నెలలుగా పక్షవాతంతో నడవటానికి ఇబ్బంది పడుతునందున పాలెం గ్రామానికి చెందిన పెద్ది రవిఈ విషయం ఉద్యమకారుడు టీజీ మహేష్ దృష్టికి తీసుకువెళ్లాగా సానుకూలంగా స్పందించి పెద్ది నాగన్నకు సొంతఖర్చులతో వీల్‌చైర్‌ను అందించటం జరిగింది. సామాజిక సేవచేస్తున్న ఉద్యమకారులు టీజీమహేష్‌కు పాలెం గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పెద్ది బాలయ్య ముదిరాజ్ ,కొత్తకోట బిజెపి మండల అధ్యక్షుడు, చీర్ల నర్సింహ ముదిరాజ్, కనిమెట్ల మాజీ సర్పంచ్ గాదం రాణి పరమేష్, జనిగే వెంకటేష్ యాదవ్, ఆంజనేయులు ముదిరాజ్, రాంపాల్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు సంఘంలో సభ్యత్వం పొందాలి : జిల్లా మత్స్యకార ఏడి



**గోపాలపేట సూర్య న్యూస్:** మత్స్యకా రులందరూ సంఘం లో సభ్యత్వం పొందాలని అప్పుడే ప్రభుత్వపరంగా అభి వృద్ధి చెందే అవ కాశం ఉంటుందని జిల్లా మత్స్యకార ఏడి లక్ష్మప్ప సూచించారు బుధవారం మండల కేంద్రంలోని మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వం ఉన్న ప్రతి సభ్యుడు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని వివరించారు మండల కేంద్రంలోని చేపల మార్కెట్ ను వినియోగంలోనికి తేవాలని తెలిపారు మార్కెట్‌ను సభ్యుల సహాయంతో శుభ్రం చేయించారు ఇకపై మండల కేంద్రంలో చేపలమార్కెట్‌ను ప్రతి బుధవారం జరిగే సంతలో చేపలను మార్కెట్లో అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు చెరువులలో చేపలు పట్టినప్పుడల్లా మార్కెట్లో విక్రయించాలని సంఘం సభ్యులకు సూచించారు జిల్లా అధికారి వీరేష్ సంగం అధ్యక్షులు బొల్లెద్దుల బాలరాజు ఉపాధ్యక్షులు చౌవడమోని రాములు కార్యదర్శి కోరమును చంద్రయ్య డైరెక్టర్లు గంగారం వెంకటయ్య వి సత్యనారాయణ పోతురాజు రాములు కేతపల్లి బాలస్వామి వెంకటయ్య సాయిబాబా నరసింహ స్వామి బక్కన్న దామోదర్ మహేష్ చిన్నయ్య మహేష్ ఉదయ్ తదితరులు ఉన్నారు.

## పెద్దగూడెం డబల్ బెడ్ రూమ్‌ల స్థానిక సమస్యలను పరిష్కరించాలి : పరమేశ్వర చారి



**వనపర్తి రూరల్ సూర్య :** వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామం వద్ద గల డబల్ బెడ్ రూమ్ ఇళ్ల దగ్గర సిపిఎం వనపర్తి టౌన్ కమిటీ, రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి పరమేశ్వర చారి మాట్లాడుతూ పెద్దగూడెం డబల్ బెడ్‌రూమ్‌ల వద్ద చెత్త చెదారం పెరగడం ద్వారా, పాములు ఇతర జంతువులు వచ్చి నివాస సముదాయంలో ఇబ్బంది గురి చేస్తున్నాయన్నారు మిషన్ భగీరథ మంచినీరు కొన్ని అపార్ట్మెంట్లకు రావడం లేదని, అదేవిధంగా డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్నందున అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని కొన్ని ఏరియాలకు కరెంటు సౌకర్యం లేదు, అధికారులు స్పందించి పెద్దగూడెం డబల్ బెడ్ రూమ్ నివాస సముదాయాన్ని సందర్శించి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వెంకట్ రాములు, ప్రజా సంఘాల నాయకులు బిసన్న, రాములు, అజీమ్, సుజాత, భాష, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల వేతనాలు వెంటనే చెల్లించాలని విన్నపం



**ధన్వాడ సూర్యన్యూస్:** తెలం గాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటి తారీకు నాడు వేతనాలు చెల్లిస్తు న్న రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష పనిచేస్తున్న ఉద్యోగులకు ఇప్పటివరకు వేతనాలు చెల్లించలేదు. వెంటనే వేతనాలు చెల్లించి సమస్యను పరిష్క రించాలని ఆవేదన వ్యక్తపరుస్తూ అధికారులను కోరడమైనది. నీరటి రాఘవేందర్ నాయుడు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు కుమ్మరి వెంకట్రా ములు నారాయణ చారి, గంగమ్మ, జయేంద్ర, లావణ్య, రఫియా, శివమ్మ, శ్రావణి, అంజమ్మ, కేజీబీవీ సిబ్బంది, పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతిలో అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొన్న ధన్వాడ శ్రీ వృద్ధ మల్లికార్జున స్వామి భజన బృందం



**ధన్వాడ సూర్య న్యూస్ :** ధన్వాడ మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీ శ్రీ వృద్ధ మల్లికార్జున స్వామి దేవస్థానం భజన బృందం . తిరుమల తిరుపతిలో అఖండ హరినామ సంకీర్తన భజన కార్యక్రమంలో బుధవారం ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు పాల్గొనడం జరిగింది. భజన మండలి అధ్యక్షులు పటేల్ నర్సింలు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు తిరుమల తిరుపతి అఖండ రినామ సంకీర్తన భజన కార్యక్రమంలో పాల్గొంటున్నామని సంవత్సరంలో రెండుసార్లు తిరుమల తిరుపతి ఆహ్వానం మేరకు భజన బృందం 15 మంది సభ్యులు పాల్గొంటున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు వర స్వామి అనిల్ అర్జున్ వెంకటయ్య గణేష్ అర్జున్ సుభాష్ అరుణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉద్యోగుల భర్తీ కొరకు దరఖాస్తు

**ధన్వాడ సూర్య న్యూస్:** ధన్వాడ మండల కేంద్రంలో మోడల్ స్కూల్ ( ఆదర్శ పాఠశాల. కళాశాలలో) పిజిటి కామర్స్ మరియు టిజిటి ఇంగ్లీష్ పై రెండు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. వాటి భర్తీ కొరకు హెచ్ పి టి అవర్ణ బేసెస్ టీచర్స్ అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నాం తేదీ 18-10-2025 రోజు ఈ క్రింది చిరునామా కు మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాల్సిందిగా కోరుతున్నాము. విద్యార్హత ఎంకం కామర్స్ బీఈడీ . ఎం ఏ ఇంగ్లీష్ బీఈడీ టెట్ . పై అర్హతలు కలిగిన వారు మీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో మోడల్ స్కూల్ ధన్వాడ ఆవరణలో జరుగు ఇంటర్వ్యూలకు హాజరు కాగలరు.


## ముగిసిన ఎజిఎఫ్ జోనల్ లెవెల్ అండర్ 14 బాలబాలికల కబడ్డీ టోర్నమెంట్



**ధరూర్ సూర్య న్యూస్:** జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్లో జరిగినటువంటి 69 ఎజిఎఫ్ జోనల్ లెవెల్ అండర్ 14 బాలబాలికల కబడ్డీటోర్నమెంట్ దిగ్విజయంగా ముగిసింది ఈ ముగింపు కార్యక్రమంలో డివైస్ఓ కృష్ణయ్య సెక్రెటరీ టి శ్రీనివాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ ప్రతాపరెడ్డి జోనల్ కన్వీనర్ వి శ్రీనివాసులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డివైస్ఓ కృష్ణయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేటి ప్రతాపరెడ్డి ఎస్‌జిఎఫ్ జిల్లాకార్యదర్శి డాక్టర్‌తోట శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి చక్కటి ప్రతిభ కనపరిచి ఓటమి గెలుపులను సమానంగా భావించి అదే స్ఫూర్తిగా ఆగడం సంతోషదాయకమన్నారు ఉమ్మడి 5 జిల్లాల నుంచి కబడ్డీ బాలబాలికల టీంలు వచ్చాయి హోరాహోరిగా జరిగిన పోటీలలో బాలుర విభాగంలో గద్వాల జిల్లా ప్రథమం వనపర్తి జిల్లా ద్వితీయ స్థానం పొందాయి అలాగే బాలికల విభాగంలో నాగర్ కర్నూల్ జిల్లా ప్రథమం మహబూబ్నగర్ ద్వితీయ స్థానం పొందాయి ఆయా పోటీలలో ప్రతిభ చాటిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసి ఈనెల ఈనెల 16న సంగారెడ్డి జిల్లా పటాన్చెరు లో జరిగే 69వ ఎస్‌జిఎఫ్ఐ రాష్ట్రస్థాయి అందరు 14 బాల బాలికల కబడ్డీ పోటీలలో ఉమ్మడి జిల్లా విద్యార్థులు పాల్గొంటారని జోనల్ కబడ్డీ టోర్నమెంట్ కన్వీనర్ శ్రీనివాసులు తెలిపారు ఈ కార్యక్రమంలో డివైస్ ఓ ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గెలుపొందిన వారికి ట్రోఫీలు మెడల్స్ అందజేశారు ఈ కార్యక్రమంలో గద్వాల వనపర్తి మహబూబ్నగర్ నాగర్ కర్నూల్ నారాయణపేట జిల్లాల విద్యార్థులు జిల్లాల విద్యార్థులు వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ న్యాయవాది పుట్టపాగ రఘుపతికి డాక్టరేట్ అవార్డు





**పాలమూరు సూర్య న్యూస్:** జిల్లా కోర్టు మాజీ పీపీ, ప్రముఖ న్యాయవాది పుట్టపాగ రఘుపతి వెల్ ఎడ్యుకేషన్ అండ్ పీస్ కౌన్సిల్ ఆఫ్ న్యూఢిల్లీ స్వచ్ఛంద సంస్థ నుండి డాక్టరేటు అందుకున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రస్తుతం నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం జొన్నల బొగుడ గ్రామానికి చెందిన ఆయన పేద కుటుంబం నుండి వచ్చినప్పటికి ఎంతో కష్టపడి చదువుకుని అంచలంచెలుగా ఎదిగారు. గత25 ఏళ్లుగా న్యాయవాదివృత్తిలో కొనసాగుతున్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, జిల్లా కోర్టులో చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్‌గా పేదప్రజలకు ఉచిత న్యాయ సలహాలు అందించారు.ఎంతోమంది నిరుపేదలు, అనాధలు, వికలాంగులు, వృద్ధులకు అన్నదానం, దుస్తులు, దుప్పట్లు పంపిణీ చేయడమే గాక పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందించిఉన్నత చదువులకు ప్రోత్సహించారు. పలుసామాజిక సేవా కార్య క్రమాల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. జిల్లా కోర్టులో చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్‌గా కొనసాగుతూ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు యువత, కార్మికులు, మహిళలకు న్యాయ సేవ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి చట్టాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించి ప్రత్యేక గుర్తింపు పొందారు. పీపీగా నాలుగుసార్లు రాష్ట్ర పోలీస్ శాఖ డీజీపీ చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంస పత్రాలు సైతం అందుకున్నారు. ఎంతోమందికి మార్గ నిర్దేశం చేస్తూ తమ వంతు పాత్ర పోశించి ముందుకు సాగుతున్నారు.వివిధ సేవల్లో ఆయన ప్రతిభకు గాను వెల్ ఎడ్యుకేషన్ అండ్ పీస్ కౌన్సిల్ సంస్థ గుర్తించి సోమవారం న్యూ ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ ఇండియా వేదికలో ఎమ్మెల్యే పూనమ్ భరద్వాజ్, కేఐసిసిఐ ఛైర్మన్ అశోక్ మెహతా ప్రముఖులతో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో ఆయనకు డాక్టరేట్ బిరుదును అందజేశారు. డాక్టరేట్ పట్టా అందుకోవడం పట్ల జిల్లాలోని పలువురు న్యాయవాదులు, ప్రముఖులు, అభిమానులు స్నేహితులు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుట్టపాగ రఘుపతి మాట్లాడుతూ తాను అందించిన సేవలకు గుర్తింపు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. డాక్టరేట్ బిరుదు ఇచ్చి సత్కరించిన వెల్ ఎడ్యుకేషన్ అండ్ పీస్ కౌన్సిల్ సంస్థ ప్రతినిధులకు, సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ మరింత ముందుకు సాగుతానని తెలిపారు.

# స్కూల్ బస్సులు బంద్ చేయొద్దు సార్ !

### - రాజకీయ సభల కోసం విద్యార్థుల ఇబ్బందులు



పెద్ద జట్రం నుండి గేట్ వరకు నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులు.

**ఊట్కూర్ సూర్యన్యూస్:** స్కూల్ బస్సులు బంద్ చేయకండి సారూ పండుగలు, జాతర్లు, రాజకీయ నాయకుల మీటింగులు వస్తే చాలు%ా% బస్సులు ఆగిపోవడం ఇప్పుడు అలవాటైంది. ఈ పరిస్థితిపై సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.నేటి బాలలే రేపటి భారత పౌరులు అని మైక్ పట్టుకొని మాట్లాడే నాయకులు, అధికారులే స్కూల్ విద్యార్థుల బస్సులు నిలిపేస్తే ఏమని అనుకోవాలి అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాజకీయ కారణాలతో బస్సులు తరచుగా బంద్ చేయడం, ప్రయాణికులతో పాటు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు



అవుసలోని పల్లి నుంచి పెద్ద జట్రం గేట్ వరకు నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులు.



నిడుగుర్తి తాండా దగ్గర బస్సుల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులు

పడుతున్నారని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఈ సాంప్రదాయాన్ని ప్రారంభించగా, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే పద్ధతిని కొనసాగిస్తూ విద్యార్థుల నష్టం చేస్తోందని కర్నూలులో ప్రధానమంత్రి సభ నిర్వహణ సందర్భంగా బస్సులు బంద్ చేయడంతో మండల పరిధిలోని బిజ్వార్, అవుసలోని పల్లి, పెద్దజట్రం ప్రాంతాల విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి 9 కిలోమీటర్లు నడక ఒప్పుకోవాల్సి వచ్చిందని తెలిపారు. పెద్దజట్రం గేట్ వద్ద ఎంతో ఎదురుచూసినా బస్సులు రాకపోవడంతో నిరాశ చెందారని వివరించారు.నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు ప్రైవేట్ వాహనాలు ఆపి ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరు తీసుకుంటారు? అని ఆవేదన వ్యక్తం చేసిన నర్సింహా, సంబంధిత అధికారులు ఈ అంశాన్ని ముఖ్యమంత్రికి తెలియజేసి స్కూల్ బస్సులు బంద్ చేయకుండా కఠిన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సూర్య
www.suryaa.com
గురువారం
16 అక్టోబరు 2025

## తెలకపల్లిలో ఆర్టీసీ డ్రైవర్ మృతదేహంతో బాధితులు మూడు గంటలు ధర్నా

**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద బుధవారం తెలకపల్లి కి చెందిన ఆర్టీసీ డ్రైవర్ శ్రీశైలం(55) దేహంతో బాధితులు గ్రామస్తులు రాస్తారోకో నిర్వహించారు,



శ్రీశైలం అచ్చంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్గా పనిచేస్తున్నారు, ఆయనకు డ్యూటీ ఇవ్వకుండా కొన్ని రోజులుగా డిఎం వేధిస్తున్నారు, ఈ క్రమంలో శ్రీశైలం బాధితకుటుంబసభ్యులు ఐదు రోజుల క్రితం డిఎంను మరోసారి కలిసి మాట్లాడుతూ డ్రైవర్గా విధుల్లోకి తీసుకోవాలని బతిమిలాడారు, డిఎం వినకపోగా శ్రీశైలాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు స్పష్టం చేశారు, దాంతో అస్వస్థత గురైన శ్రీశైలంను హైదరాబాదులోని ఆసుపత్రికి తరలించారు, చికిత్స పొందుతూ శ్రీశైలం బుధవారం ఉదయం చనిపోయారు, అంబులెన్స్ లో మృతదేహాన్ని గ్రామానికి తీసుకొచ్చారు, మృతదేహంతో పాటు బాధితులు గ్రామస్తులు బస్టాండ్ వద్ద మూడు గంటలపాటు బయటాయించి నుంచి ధర్నా చేశారు, అచ్చంపేట డిఎం రావాలంటూ బాధితులు డిమాండ్ చేశారు, సాయంత్రానికి ఎస్ఐ నరేష్ పోలీసులు బాధితులతో మాట్లాడారు, బాధితులు ఎంతకు వినిపించుకోక పోవడంతో అచ్చంపేట డిపో అధికారులతో మాట్లాడారు, అచ్చంపేట డిఎం అధికారులు మృతునికి నిబంధనలు ప్రకారం బెనిఫిట్స్ అందజేసే ఆదుకుంటామని హామీ ఇవ్వడంతో బాధితులు ధర్నా విరమించారు.

## నూతన గ్రామస్థాయి బాల పరిరక్షణ కమిటీ ఎన్నిక

**పెబ్బేరు సూర్య న్యూస్ :** పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నూతన గ్రామ స్థాయి బాల పరిరక్షణ కమిటీ చైర్మన్ స్పెషల్ ఆఫీసర్



ముబీన్ మరియు గ్రామపంచాయితీ కార్యదర్శి జ్యోతి. కన్వీనర్గా హెడ్మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి, మెంబెర్సగా అంగన్వాడీ టీచర్ నీలవర్ణా, ఆశ వర్కర్ సౌందర్యని ఎన్నుకోవడం జరిగింది. స్పెషల్ ఆఫీసర్ముబ్బిన్ మాట్లాడుతూ ఏవరైనా 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి పెళ్లిళ్లు చేయకూడదని, పిల్లలని బడికి మాన్పించిపనిలో ఉంచినట్లు అయితే. బాలకార్మిక చట్టం కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. బాల్యవివాహాలు చేసిన, బాలల వేధింపులకు గురిచేసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా 112 మరియు పోలీస్ 100 వారికి సమాచారం అందించాలని తెలియచేయడం జరిగింది. ఇలాంటి పనులను చేసిన, ప్రోత్సహిస్తే, 2 సంవత్సరాల జైలు శిక్ష మరియు 1లక్ష జరిమానా విధిస్తూ చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు, యువకులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మొర్రం టిప్పర్ పట్టివేత

**కృష్ణ సూర్య న్యూస్ :** ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా మొర్రం మట్టి తరలిస్తున్న టిప్పర్ ను స్థానిక పోలీసులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని చెక్ పోస్ట్ దగ్గర బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా టిప్పర్ తిరుగుతుండగా టిప్పర్ ను ఆపి తనిఖీ చేయగా మొర్రం మట్టి ఉండగా



అనుమతులు డ్రైవర్ ను అడుగగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొర్రం తరలిస్తుంటే టిప్పర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించిన్నట్లు ఎస్సై తెలిపారు. టిప్పర్ యాజమాని హన్మెగౌడ బిరంకల్,డ్రైవర్ నాగరాజు ఇద్దరి వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని జయన్న తిరుమలపురం గ్రామంలో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు 95 తెల్ల పశువులకు 650 నల్ల పశువులకు టీకాలు వేసినట్లు మండల పశు



వైద్యాధికారి ఆంజనేయులు తెలిపారు ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గ్రామీణ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయాలి

**- విద్యతో పాటు క్రీడలను సమానంగా ప్రోత్సహించాలి**

**- నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి, చదువుతోపాటు క్రీడలను సమానంగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు. క్రీడలలో విజయం సాధించడం మాత్రమే కాదు, క్రీడా విలువలను ఆచరించడం కూడా విద్యార్థుల జీవితానికి ప్రేరణ కావాలి, అని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. ఇటీవల జడ్చర్ల బాదేపల్లి వేదికగా జరిగిన ఉమ్మడి జిల్లా అండర్-17 వాలీబాల్ క్రీడల్లో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయికి ఎంపికైన నాగర్కర్నూల్ జిల్లా విద్యార్థులను బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ శాలువాలు కప్పి, మెమెంటోలు అందజేస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు క్రీడలు కూడా సమాన ప్రాధాన్యత పొందాలని అన్నారు. విద్యార్థుల సంపూర్ణ అభివృద్ధి కోసం క్రీడలు అత్యంత అవసరమని ఆయన తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థులు మానసికంగా చురుకుగా, శారీరకంగా దృఢంగా మారతారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం వ్యాయామ ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అనికలెక్టర్ అన్నారు. ప్రతి పాఠశాలలో క్రమం తప్పకుండా క్రీడా కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులలో పోటీ ఆత్మను పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందుతాయని, ఇవి విద్యార్థుల భవిష్యత్తులో విజయానికి పునాదులవుతాయని ఆయన తెలిపారు. అలాగే, రాష్ట్ర స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచి నాగర్కర్నూల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నదని, క్రీడల విషయంలోనూ అవసరమైన పరికరాలు, ప్రోత్సాహకాలు అందజేయబడతాయని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లాలో ప్రతిపాఠశాల స్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించి, ప్రతిభావంతులను గుర్తించి, రాష్ట్ర మరియు జాతీయ స్థాయికి పంపే దిశగా విద్యాశాఖ, వ్యాయామ ఉపాధ్యాయులు చురుకుగా వ్యవహరించాలని ఆయన సూచించారు. క్రీడలలో విజయం సాధించడం మాత్రమే కాదు, క్రీడా విలువలను ఆచరించడం కూడా విద్యార్థుల జీవితానికి ప్రేరణ కావాలి, అని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. జడ్చర్లలో జరిగిన ఉమ్మడి జిల్లా అండర్-17 వయస్సు గల విద్యార్థుల వాలీబాల్ టోర్నమెంట్లో నాగర్కర్నూల్ జిల్లా బాలురు, బాలికలు ద్వితీయస్థానం సాధించారు. వీరిని రేపటి నుండి సంగారెడ్డిలో జరగబోయే 69వ %ూ+ఖీ% రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్కు ఎంపిక చేసినట్లు స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు వరప్రసాద్, నితిన్, రఘువీర్, శ్రీలేఖ, మైత్రి, ప్రియాంకలను కలెక్టర్ ఘనంగా సన్మానించారు. వీరు జిల్లా పరిషత్, గురుకుల విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఏ. రమేష్ కుమార్, %ూ+ఖీ% జిల్లా కార్యదర్శి పాండు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు నిరంజన్ యాదవ్, జిల్లా టెక్స్టబుక్స్ ఇన్ఛార్జ్ నర్సింహులు, ఉపాధ్యాయులు మనీ, అరుణ, తులసి, శివ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లకు బిజెపి బిఆర్ఎస్ మోకాలడ్డు: సిపిఐ

**వనపర్తి టౌన్ సూర్య న్యూస్ :** 42 శాతం బీసీ రిజర్వేషన్లకు బిజెపి బీఆర్ఎస్ మోకాలు అడ్డుపెడుతున్నాయని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ విమర్శించారు. రాష్ట్ర బీసీ హక్కుల సాధన సమితి, బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రోజు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో వనపర్తి అంబేద్కర్ చౌక్ లో మద్దతుగా సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు బిసిద్రోహులు అన్నారు. గతంలో 37% ఉన్న బీసీ రిజర్వేషన్లను టిఆర్ఎస్ ప్రభుత్వం లో 23 శాతానికి తగ్గించారన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 23% రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు జరిపారు అన్నారు.తెలంగాణ ప్రభుత్వం బీసీ జనాభా లెక్కలు తీసి దాని ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తే అమలు కాకుండా అడ్డుపడటం దుర్మార్గమన్నారు. టిఆర్ఎస్ అనుచరులు కోర్టులో కేసులు వేసి రిజర్వేషన్లు అడ్డుకున్నారన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా బిజెపి ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదించి పంపిన బిల్లును గవర్నర్, రాష్ట్రపతి ఆమోదముద్ర వేయకుండా అడ్డుపడిందన్నారు. బిల్లును ఆమోదించి రాజ్యాంగం 9వ షెడ్యూల్లో చేర్చి ఉంటే 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత లభించేది అన్నారు. తమిళనాడులో ఇదే పద్ధతిలో బీసీ రిజర్వేషన్ అమలు




చేశారన్నారు. నిజంగా బీసీలపై ప్రేమ ఉంటే అసెంబ్లీ చేసిన బిల్లుకు గవర్నర్, రాష్ట్రపతి తో ఆమోదముద్ర వేయించి చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు. 56% బీసీలను పక్కనపెట్టి 10 శాతం కూడా లేని ఓసీలకు 50 శాతం సీట్లు కావాలని కొట్లాడటం దుర్మార్గమన్నారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కున్న బిజెపి, టిఆర్ఎస్ పార్టీలకు బీసీలు బుద్ధి చెప్పాలన్నారు. టిఆర్ఎస్ గులాబీ జెండా బిజెపి కాషాయ జెండా మోస్తున్న ఆ పార్టీలోని బీసీలు ఆలోచించాలన్నారు. బిజెపి బీఆర్ఎస్ ఇదే పద్ధతిన అడ్డుపడితే బీసీలు అంత ఏకమై ఆ పార్టీలను బొంద పెడతారన్నారు. 42 శాతం రిజర్వేషన్ సాధన కొరకు పార్టీలకతీతంగా బీసీలు ఐక్యమై పోరాడాలన్నారు. సిపిఐ నేతలు కళావతమ్మ గోపాలకృష్ణ చిన్న కుర్మయ్య పృథ్వీనాదం ఎర్రకుర్మయ్య జయమ్మ శిరీష జ్యోతి శ్రీదేవి వెంకటమ్మ రూప సుప్రియ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పియువేదికగా 42 శాతం బీసీ రిజర్వేషన్లపై బహిరంగ చర్చ

**- బీసీ ఓట్లబిక్షతో అందలమెక్కిన మారని నాయకుల తీరు**

**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్ :** పియు పిజి కళాశాలలో 42 శాతం బిసి రిజర్వేషన్ పై బుధవారం బహిరంగ చర్చ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీసీ42% రిజర్వేషన్లు చట్టసభల్లో బిల్లు చేయడం ఆ బిల్లులు గవర్నర్ దగ్గర ఆగిపోవడం దాంతో కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 9 విడుదల చేయడం దానిపైన రెడ్లు కోర్టుకు వెళ్లడం తెలంగాణ హైకోర్టు స్టే విధించడం అనే అంశాలను గురించి మాట్లాడుతూ ,బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ ఏ విధంగా కల్పించుకోవాలి అనే అంశాలపై సుధీర్ఘ చర్చలు జరిగాయి. దీంతో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ జేఏసీ అధ్యక్షుడు బేగం జనార్ధన్ మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా బీసీలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో ద్వితీయ స్థాయి పౌరులుగా గుర్తించబడుతున్నారన్నారు.బీసీలు అంటే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే పరిగణిస్తున్నారు. కావున బీసీల ఓట్లు బీసీలు వేసుకొని రాజ్యాధికారంలోకి రావాలన్నారు. రమేష్ గౌడ్ మాట్లాడుతూ ,అన్ని రాజకీయ పార్టీలు అగ్రవర్ణాలవే కానీ ఆ పార్టీలోని క్యాడర్ మొత్తం బీసీలే కావున జెండాలు మోయడం జేజేలు కొట్టడం ఆపేసి బీసీ రాజ్యాధికార దిశగా ప్రయాణించాలని విషయాన్ని దిశా నిర్దేశం చేశారు. ఈ చర్చ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాలమూరు యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు తాయప్ప మాట్లాడుతూ ,బీసీలకు రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు రావాలంటే రాజ్యాంగ సవరణ చేసి 9 వ షెడ్యూల్లో పెట్టాలని అన్నారు. తెలంగాణలో విద్యా ఉద్యోగాల్లో బీసీలకు తీవ్ర



అన్యాయం జరుగుతుందని మెడికల్ సీట్లు గ్రూప్ వన్ ఫలితాలు అదేవిధంగా ఎస్సై కానిస్టేబుల్ డీఎస్సీ లో జరిగిన అన్యాయాన్ని ఈడబ్ల్యూఎస్ పేరుతో బీసీల నోటికాడి ముద్దను లాక్కున్న అంశాలను కూలంకుషంగా చర్చించుకున్నారు. నేడు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు రాకుండా అడ్డుపడుతున్నారు. కావున అగ్రవర్ణ పార్టీ లందరికీ హెచ్చరిక జారీ చేస్తూ బీసీలు తలుచుకుంటే అగ్రవర్ణ పార్టీలను భూస్థాపితం చేస్తామని బీసీలంతా ఐక్యతగా కలిసి పోరాడుతామని అన్నారు. రాష్ట్రంలోని బీసీ యువత మేల్కొని మనకు జరుగుతున్న అన్యాలపై స్పందించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 18న బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా లా కాలేజీ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భూమయ్య, గాలేన్న,రామ్మోహన్ జి, అధ్యాపకులతో పాటు ,విద్యార్థి నాయకులు ఎస్ఎఫ్ఐ రాము, బీసీ విద్యార్థి సంఘం సభ్యులు ,మచందర్ హరిచంద్ర ,నరేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# హరితహారంపై ఇంత నిర్లక్ష్యమా

### పక్కనే నీరు ఉన్నా తడవని మొక్క
### ఎండలో ఎండిపోతున్న హరితహారం మొక్కలు
### చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
### మొక్కలను బ్రతికించాలని గ్రామ ప్రజల వేడుకోలు



**ధరూర్ సూర్యన్యూస్:** మండలంలోని గుడ్డెందొడ్డి గ్రామ పంచాయతీపరిధిలో ప్రభుత్వం హరితహారం మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని ఆదేశాలు ఇవ్వగా అధికారులు మాత్రం తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. గుడ్డెందొడ్డి పంప్ హౌస్ దగ్గర హరితహారం మొక్కలు విలవిలలాడుతున్నాయి. పూర్తి మొత్తంలో ఇష్టానుసారంగా పడేయడంతో కెనాల్ దగ్గర నీరు ఉన్నా కనీసం మొక్కలకు తేమ లేని దుస్థితి ఏర్పడింది. మొక్కలను నాటి ఆ మొక్కలకు నీరు పోయాల్సిన ఉండగా ఎండ తీవ్రతకు పూర్తి మొత్తానికి నీరు లేక హరితహారం మొక్కలు తల్లడిల్లుతూ,ఎండిపోతు దర్శనమిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి మొక్కలను బ్రతికించాలని గ్రామ ప్రజలు పలువురు కోరుతున్నారు.

## వెంకయ్య నాయుడు ను కలిసిన బిజెపి యువ నాయకులు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడును హైదరాబాదులోని ఆయన నివాసంలో బుధవారం కల్వకుర్తి బిజెపి యువ నాయకులు బొల్లం దివాకర్ గౌడ్, బీజెవైఏం నాయకులు అరవింద్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిశారు, గ్రామస్థాయిలో బిజెపి పార్టీ స్థితిగతులపై చర్చించినట్లు దివాకర్ గౌడ్ తెలిపారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ సైనికులుగా పనిచేయాలని సూచించినట్లు దివాకర్ గౌడ్ తెలిపారు.

### కస్తూరిబా పాఠశాల సందర్శించిన తహసిల్దార్ శ్రీనివాస్
### విద్యార్థినిలకు రెండో జత దుస్తులను పంపిణీ
### విద్యార్థి దశ అత్యున్నతమైనది సద్వినియోగం చేసుకోండి : తాసిల్దార్



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం తహసిల్దార్ శ్రీనివాసులు సందర్శించారు. పాఠశాలలో విద్యార్థులకు మంచి భోజనం, వసతి, నాణ్యమైన విద్య అందించేలా చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్‌కు ఆయన సూచనలు ఇచ్చారు. ఇటీవలి వర్షాల కారణంగా మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నట్లు గమనించిన తహసిల్దార్ వాటిని తక్షణమే శుభ్రపరచి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వం తరఫున విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపాలనాధికారులు చంద్ర, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఉచిత గాలికుంటు నివారణ టీకాలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం బుధవారం నుండి ప్రారంభమైనట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ దివ్యభారతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం ఈనెల 15వ,తేదీ నుండి వచ్చేనెల 14వ,తేదీ వరకు నిర్వహిస్తామని, బుధవారం మండల పరిధిలోని తీగలపల్లి,లోకేరేవు గ్రామాలలోని పశువులకు ఈ టీకాలను అందించడం జరిగిందని,ఈ నెల రోజులపాటు మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో,ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని,ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

# ప్రతి రైతు పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి డాక్టర్. అశోక్





**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో అక్టోబర్ 15 నుంచి నవంబర్ 14 వరకు పశువులు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు పశు వైద్యాధికారి డా. అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమం భాగంగా అక్టోబర్ 15వ తేదీ బుధవారం పెద్దకార్పాముల గ్రామంలో టీకాల కార్యక్రమం ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామంలోని అన్ని గ్రామాల పాడి రైతులు మూడు నెలల పైబడిన పశువులు, గేదెలకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు గ్రామంలో ఒక అనుకూల ప్రదేశాన్ని ముందుగా నిర్ణయించి, పశువులను అక్కడికి తీసుకురావాలని, పశువైద్య సిబ్బందికి సహకరించాలని సూచించారు.డా. అశోక్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పశువుల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. ప్రతి రైతు జాగ్రత్తగా వ్యవహరించి, టీకాలు వేయించుకోవడం ద్వారా తమ పశువులను రక్షించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశిబ్బంది సుల్తానా, గోపాలమిత్ర యాదగిరి, వి ఏ నిరంజన్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## ఖర్గేను కలిసి పరామర్శించిన అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను బుధవారం ఢిల్లీలో కలిసి మరోసారి ఆయనను పరామర్శించామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తెలిపారు. అనారోగ్య కారణాలతో చికిత్స పొంది కోలుకున్న ఖర్గేను అనిరుధ్ రెడ్డి ఇదివరకు బెంగుళూరు లోని ఖర్గే నివాసంలో కలిసి పరామర్శించి వచ్చారు. అప్పట్లో ఆయన రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో కలిసి ఖర్గేను పరామర్శించారు. తాజాగా బుధవారం రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ, మహబూబ్ నగర్ ఇంచార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ, నాగర్కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డితో కలిసి మరోసారి ఖర్గేను కలిసి పరామర్శించారు. ఆయన పూర్తి స్థాయిలో కోలుకొని పార్టీని ముందుకు నడిపించాలని, బీహార్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసేలా దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించామని అనిరుధ్ రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు.

## ఊక చెట్టు వాగు నీటి గుంతలో పడి వ్యక్తి మృతి





**చిన్న చింతకుంట, సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గూడూరు గ్రామ సమీపంలో గల ఊక చెట్టు వాగు లోని నీటి గుంతలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం మేరకు కౌకుంట్ల మండలం తిరుమలపూర్ గ్రామానికి చెందిన దాసరి కృష్ణయ్య (58) ఈయన శ్రీ కురుమూర్తి దేవస్థాన ముందు బిక్షాటన చేసుకుంటూ జీవించేవాడు. మృతునికి కళ్ళు కనిపించవు, బుధవారం ఉదయం నీటిగుంటలో మృతదేహం కనిపించడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా శవాన్ని బంధువులు తీసుకువెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ మృతి పై ఎలాంటి అనుమానాలు లేవని కుటుంబ సభ్యులు తెలిపారు. నీటి గుంతలో పడి మృతి చెందిన సంఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి ని కలిసిన ఎస్పీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా నూతన ఎస్పీగా ఇటీవ ల బాధ్యతలు స్వీకరించిన జి ల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ బుధ వారం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బోయ శ్రీనివాసులు ను ఆయన కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లా జడ్జి నూతన ఎస్పీ కి శు భాకాంక్షలు తెలిపి, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, న్యాయ–పోలీసు వ్యవస్థల మధ్య సమన్వ యం, కేసులు త్వరితగతిన పరిష్కారం కావడంలో సమ న్వయం, తదితర అంశాలపై ఇద్దరు అధికారులు చర్చించారు.

# ఎర్రశేఖర్‌పై అనిరుద్ రెడ్డి అక్కసు సరికాదు

## ముదిరాజ్ సంఘం ఖండన

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** బిసి ముదిరాజ్ వర్గానికి చెందిన మాజీ ఎమ్మె ల్యే ఎర్ర శేఖర్ పై జడ్చర్ల ఎమ్మె ల్యే అనిరుద్ రెడ్డి అహంకా రంతో అక్కసు వెళ్లగక్కడం సరైంది కాదని ఆయన వ్యాఖ్యలను నారాయణపేట పట్టణ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మిర్చి వెంకట య్య,ఉపాధ్యక్షుడు పల్ల వెంక ట్ రాములు,ముదిరాజ్ యువసేన అద్యక్షుడు అపి రెడ్డిపల్లి రాము ఒక ప్రకటనలో తీవ్రంగాఖండించారు. ఎమ్మెల్యేగా గెలిచిన రెండేళ్లకే ప్రజల విశ్వాసం నమ్మకం కోల్పోయి న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచి ప్రజల మదిలో నిలి చిన మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖ ర్ పై విమర్శలు చేయడం చూస్తే ఒకవేళ ఎర్ర శేఖర్ కాంగ్రెస్ లో చేరితే తన ఉనికి కే ప్రమాదమన్న అభద్రతా భావంతో ఉన్నారని స్పష్టం అవుతున్నదని అన్నారు. అందుకే అనిరుద్ రెడ్డి ఎర్ర శేఖర్ పై అనుచితమైన విమ ర్శలు చేస్తున్నారనీ అన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే గా మూడు సార్లు ఎర్ర శేఖర్ ను గెలిపిం చుకున్న ఆ నియోజక వర్గ ప్రజలు సహించరని అన్నా రు.రెడ్డి అహంకారంతో విమ ర్శలు చేస్తే రానున్న రోజుల్లో బిసిల దెబ్బ రుచి చూడక తప్పదని హెచ్చరించా రు.ఇకనైనా వినయంగా మాట్లాడాలని హితవు పలికారు.

## మృతుని కుటుంబానికి జూపల్లి భాస్కర్ రావు ఆర్ధిక సహాయం



**చారకొండ, సూర్య న్యూస్:** మండలంలోని గోకారం గ్రామానికి చెందిన ఎండి జావీద్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెంచాడు. విషయం తెలుసుక్ను వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి బాస్కర్ రావు బుధవారం గోకారంలోని మృతుడు జావీద్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో చారకొండ తాజా మాజీ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ , వెల్దండ మాజీ వైస్ చైర్మన్ కొమ్మగోని వెంకటయ్యగౌడ్, ఎర్రవల్లి మాజీ సర్పంచ్ సాయికుమార్, పోటి రవి, పరుశరాములు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కూలీలు పొలాలకు రాలేదని దాడి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలో, కూలీలు పొలాలకు రాలేదని దాడి చేయబడిన ఘటన చోటుచేసుకుంది. సోమేశ్వర బండ గ్రామానికి చెందిన మహిళా కూలీలు పత్తి సేకరణ కోసం ఎడవెల్లి గ్రామానికి వెళ్తుండగా, మల్లేపల్లి గ్రామ సమీప రహదారిలో మల్లేపల్లి గ్రామానికి చెందిన పలువురు వ్యక్తులు అడ్డుకొని దాడి చేసినట్లు కూలీలు తెలిపారు. వారు తమ గ్రామంలోనే కూలి పని చేయాలని ఒత్తిడిచేశారు. మహిళలు మేము ఎడవెల్లి గ్రామానికి వెళ్తున్నాం అని చెప్పటంతో, దౌర్జన్యం చేసినట్లు చెప్పారు. మరియు, ఎడవెల్లి గ్రామంలో కూలి వేతనం 350 రూపాయలు అని తెలిపినా, అదే వేతనం ఇచ్చేలా చెప్పినా వినలేదు. దీంతో ఆగ్రహించి, పలువురు ఆటో డ్రైవరులతో కలిసి మహిళలపై దాడి చేసి, వారి తాళిబొట్లను తెంచి, చేతులను గాయపరిచారని కూలీలు ఆరోపించారు. వీరు ఈ ఘటనను గ్రామస్థులకు తెలియజేసి, ఊట్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## గుంతల మయంగా మారిన రోడ్లు



**ఉండవెల్లి సూర్యన్యూస్:** మండలంలోని భారీ వర్షాల ప్రభావం వల్ల రోడ్లు పరిస్థితి గుంతల మాయంగా మారింది. ఉండవెల్లి నుంచి 44 జాతీయ రహదారి మీద వెళ్లడానికి రెండు కిలోమీటర్ల పరిధిలో రోడ్డు శిథిలావస్థకు చేరి గుంతలు ఏర్పడి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. బూడిదిపాడు నుంచి లింగనవాయి వెళ్లే రోడ్డు సుమారు 5 కిలోమీటర్లు పరిధి దుస్థితి ఇబ్బందులు ఎదుర్కొంటుంది. తగ్గ సెల్లు నుంచి మారుమన గల ప్రగటూరుకి వెళ్లే రోడ్ల గుంతలుగా ఏర్పడి సమీప గ్రామాల్లోని వాహనదారులకు రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. రోడ్లు మరమ్మతులు చేయించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గుంతలను పూడ్చి రోడ్లను బాగు చేయాలని స్థానికులు అధికారులు కోరుతున్నారు. ఆర్ అండ్ బి అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ. రోడ్లు డ్యామేజ్ ఉన్న పరిస్థితి వాస్తవమేనని వాటి మరమ్మతుల కోసము ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపినట్లు వారు తెలిపారు. కిలోమీటర్ పరిధి సంబంధించి రెండు లక్షల చొప్పున ప్రపోజల్ చేసి పంపినట్లు వారు తెలిపారు మంజూరు అయిన అనంతరం పనులు కొనసాగిస్తామని తెలిపారు.

## అధిక శబ్దం సైలెన్సర్ తో విన్యాసాలు చేస్తు రాష్ డ్రైవింగ్ చేస్తున్న బైక్ సీజ్

**-ఓపెన్ ప్లేస్ లో డ్రింక్ చేస్తే కేసులు నమోదుచేస్తం : ఎస్సై వెంకటేశ్వర్లు**





**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జిల్లా కేంద్రంలో టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో టౌన్ లో మోనప్ప గుట్ట ఏరియాలో పబ్లిక్ ప్రదేశాల్లో ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు అదేవిధంగా టౌన్ లో బైక్ లను రాష్ గా నడుపుతూ శబ్ద కాలుష్యాన్ని కలిగించేలా సైలెన్సర్ లేకుండా లేదా ప్రత్యేక సైలెన్సర్ శబ్ద కాలుష్యం చేస్తున్న వాహనాన్ని పట్టుకొని సీజ్ చేసి, కేసు నమోదు చేసి కోర్టులో సబ్మిట్ చేయడం జరిగిందని తెలిపారు ఓపెన్ లో డ్రింక్ చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు .పౌరుల ఆరోగ్యం మరియు శాంతి భద్రతల పరిరక్షణ కోసమే ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పగిడిమర్రి గ్రామంలో హెల్త్ క్యాంపు గవినోళ్ల బాలకృష్ణారెడ్డి కి ఘన సన్మానం



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని పగిడిమర్రి గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపును కాంగ్రెస్ పార్టీ నాయకుడు, బి.కె.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ శ్రీగవినోళ్ల బాలకృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బసవరాజు గౌడ్ మరియు గ్రామస్థులు బాలకృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఊట్కూర్ మండల నాయకులు జనార్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ మణెమ్మ, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, శ్రీనివాస్, విష్ణువర్ధన్ రెడ్డితో పాటు డాక్టర్ల బృందం పాల్గొన్నారు.

## ఈ కేవైసీని చేసుకోవాలి:ఎంపీడీఓ



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఉపాధి హామీ కార్మికులందరూ ఈ కేవైసీని చేసుకోవాలని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కాకర్లపహాడ్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ కేవైసీ నమోదు ప్రక్రియను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలోని ఉపాధి హామీ కార్మికులందరూ ఈ కేవైసీని తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని,ఈ కేవైసీని చేసుకోని కార్మికులకు డబ్బులు రావని,ఈనెల 20నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆయన సూచనలు చేశారు.

## ఘనంగా భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**కొత్తకోట రూరల్ సూర్య:** కొత్తకోట పట్టణం లో బీసీ కులాల ఐక్యవేదిక కన్వీనర్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమం ఉద్యేశించి రాములు యాదవ్ మాట్లాడుతూ....మిసైల్ మ్యాన్ ఇఫ్ ఇండియా, ప్రపంచం గర్వించదగ్గ శాస్త్రవేత్త, క్షిపణి పితామహుడు,యువతకు మార్గదర్శి, గొప్ప మానవతావాది, మాజీ రాష్ట్రపతి భారతరత్న డా. ఏపీజే అబ్దుల్ కలాం రాజకీయాలతో సంబంధం లేని రాష్ట్రపతిగా, 40 యూనివర్సిటీల నుండి గౌరవ డాక్టరేట్ పట్టా పొందిన మేధో సంపన్నుడుగా, అద్భుతమైన రచనలు, సందేశాలతో నూతన ఉత్తేజాన్ని అందించిన మహెూన్నతుడిగా ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో లతీఫ్ మాజీ కో అప్షన్ మెంబర్, రాంమోహన్ రెడ్డి ,మాజీ కౌన్సిలర్, హెూటల్ కురుమూర్తి, ఫెరోజ్ ,నసీర్, రంగ స్వామి, డాక్టర్ సాజిత్, శ్యామ్, జగ్గన్న, ముదిరాజ్ గఫార్ ,మజీద్, వికాస్, మహేష్ ,మతిన్, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శనీయం

**- జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్తలయన్ అశ్విని చంద్రశేఖర్**



**మహబూబ్నగర్, సూర్యప్రతినిధి:** భారతరత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్కలాం జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శనీయమని జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ అన్నారు. ప్రపంచ విద్యార్థుల దినోత్సవం పురస్కరించుకొని మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా, దివంగత మాజీ రాష్ట్రపతి భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు బుధవారం దేవరకద్ర మండలం లక్ష్మీపల్లి ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలో జూనియర్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ కలాం చిత్ర పటానికి హెచ్‌యంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం అని కొనియాడారు. ఆయన జీవన విధానం వారి దార్శనికత ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థులు ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ఆదర్శంగా, మార్గదర్శకంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. విద్యార్థులు నీతి, నిజాయితీ, దేశభక్తికి అబ్దుల్ కలాం నిలువెత్తు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలల హెచ్‌యంలు ఎస్.కల్పన, ఆశ్ర ఖాద్రి, ఉపాధ్యాయులు దోమ శంకర్, కమల్ రాజ్, నాగేశ్వర్ రెడ్డి, మదన్ మోహన్, బి.విజయ లక్ష్మీ, కె. సుజాత, వెంకట్రాములు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తుల సంఘ భవనంలో ఘనంగా భారతరత్న అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ సూర్యన్యూస్:** భారత పదకొండవ రాష్ట్రపతి ప్రముఖశాస్త్రవేత్త కీర్తిశేషులు భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం జయంతి నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగస్తుల భవనంలో జరిగిన కార్యక్రమంలో వారిచిత్రపటానికి పూలమాలలతో అలంకరించి నివాళులర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ ఏపీజే అబ్దుల్ కలాం 1931 అక్టోబర్ 15న తమిళనాడులోని రామేశ్వరంలో పేద కుటుంబంలో జన్మించి,చిన్నతనంలో పేపర్ బాయ్‌గా పనిచేస్తూ తన విద్యాభ్యాసాన్ని కొనసాగించి అకుంఠిత దీక్షతో, కఠోర శ్రమతో తన విద్యాభ్యాసాన్ని కొనసాగించినారని, నిరంతర గ్రంథ పఠనం తో పాటు అత్యంత ప్రతిభా పాటవాలతో డిఆర్‌డిఓలో, ఇస్రోలో పనిచేసి భారతదేశాన్ని అంతరిక్షంలోకి సాటిలైట్ను పంపగలిగే సామర్థ్యం ఉన్న దేశాల్లో చేర్చగలిగిన గొప్ప వ్యక్తి అని అగ్ని, పృథ్వి లాంటి క్షిపణుల తయారు చేయడంలో కీలకపాత్ర వహించి మిస్సైల్ మెన్‌గా ప్రసిద్ధిగాంచి తద్వారా దేశ భద్రతకు అవసరం అయిన క్షిపణి వ్యవస్థను సృష్టించిన అద్భుత వ్యక్తి అని, కలలు కనండి వాటిని నిజం చేసుకోండి అని యువతకు స్ఫూర్తిదాయక సందేశాన్ని ఇచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, మహనీయుడు అని అన్నారు. వారికి పిల్లల మీద గల ప్రేమను, వారు పిల్లలకు అందించినటువంటి ప్రోత్సాహాన్ని గుర్తించి చాలా దేశాలు వారి పుట్టినరోజును ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా నిర్వహిస్తున్నాయని, అది భారత పౌరులందరికీ గర్వకారణమని తెలిపినారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వెంకటశెట్టి,మండల అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి,కార్యదర్శి యుగంధర్ రెడ్డి,పాండు,వెంకట్ రెడ్డి, పోల శ్రీను ,వీరేశలింగం, వెంకటరాజ, సంజీవ గౌడ్, చెన్నయ్య, కృష్ణయ్య తదితర విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. ఉప్పునుంతలలో ఘనంగా అబ్దుల్ కలాం

## జయంతి వేడుకలు



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా, భారత రత్న డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారి 94వ జయంతిని ఉప్పునుంతల బాలుర ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీత పాల్గొని కలాం గారి జీవిత చరిత్ర, దేశానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు. ఆయన జీవితం ప్రతి విద్యార్థికి ఆదర్శమని, కలలు కనాలని, కృషితో వాటిని సాకారం చేసుకోవాలని సూచించారు.

## అబ్దుల్ కలాం జీవితం ఆదర్శణీయం

**తెలుగు ఉపన్యాసకులు,సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్...**



**మక్తల్ సూర్య న్యూస్ :** భారత మాజీ రాష్ట్రపతి భారతరత్న డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరకి ఆదర్శనీయమని తెలుగు ఉపన్యాసాలు,సామాజిక వేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ భారతమాత కన్న ముద్దుబిడ్డలలో అబ్దుల్ కలాం రత్నం లాంటివారని,దీక్ష పట్టుదల ఉంటే సామాన్యుడు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపించిన గొప్ప మానవతావాది కలామని తెలిపారు. యువతను తన ప్రసంగాలతో ప్రభావితం చేసిన మహా మేధావి అబ్దుల్ కలాం అని,సాధారణ వ్యక్తి నుంచి మిస్సైల్ మాన్ గా అబ్దుల్ కలాం ఎదిగారని,శాస్త్ర సాంకేతిక రంగంలో విశిష్ట సేవలు అందించి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి కలా%శీ% అని కొనియాడారు. కలాంకు విద్యార్థులు అంటే అమితమైన ప్రేమని అందుకే ఆయన జయంతి సందర్భంగా అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. అబ్దుల్ కలాంకు 40 కి పైగా విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్ తో సత్కరించాయని,భారత ప్రభుత్వం పద్మభూషణ్,విభూషణ్ తో పాటు భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ప్రధానం చేసిందని గుర్తు చేశారు. అబ్దుల్ కలాం ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు తమ కలలను సాకారం చేసుకోవాలని మహేష్ గౌడ్ కోరారు.

## ఘనంగా స్ఫూర్తిప్రదాత జయంతి



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** తుది శ్వాస వరకు భరతమాత సేవలో తరించి, యువత భవిత కోసం తపించిన మహా తపస్వి. మాజీ రాష్ట్రపతి, స్ఫూర్తి ప్రదాత, భారతరత్న డాక్టర్ ఏపిజే అబ్దుల్ కలాం అని వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి తెలిపారు .కలాం జయంతి సందర్భంగా ఆ మహనీయున్ని స్మరిస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ చౌరస్తాలోని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలవేసి అబ్దుల్ కలాం జయంతిని వాగ్దేవి జూనియర్ కళాశాల అధ్యాపక బృందం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ప్రపంచ దేశాలకు భారతదేశ ఖ్యాతిని విస్తరింపజేసిన మహనీయుడు అబ్దుల్ కలాం అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గీతాదేవి ,ఐఐటి నీట్ అకాడమీ ఇన్చార్జ్ పావని, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి నందన్ రెడ్డి యాజమాన్య బృందం కోట్ల శివకుమార్, నాగేందర్ ,రాఘవేంద్రరావు ఎఫ్ సెట్ ఇన్చార్జ్ షాకీర్ హుస్సేన్ ఎగ్జామినేషన్ ఇంచార్జ్ చెన్నయ్య మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ లేక ఇబ్బందులు పెద్దకొత్తపల్లి మండల ప్రజల ఆవేదన.

**బస్టాండ్ ఎక్కడ పెద్దకొత్తపల్లి మండలప్రజల వేదన!**

**పిల్లర్లు వేసి వదిలిన బస్టాండ్ వర్షంలో తడుస్తున్న ప్రయాణికులు**

**పెద్దకొత్తపల్లిలో బస్టాండ్ కల ఇంకా నెరవేరలేదు.**

**మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించరా అంటున్న ప్రజలు.**



**పెద్దకొత్తపల్లి, సూర్య న్యూస్:** మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నేషనల్ హైవే%-%167 పనులు చేపట్టిన సమయంలో కొత్త బస్టాండ్ నిర్మిస్తామని పిల్లర్లు వేసి వదిలేయడంతో పనులు అక్కడికక్కడే ఆగిపోయాయి. వర్షాలు కురిసిన ప్రతిసారి ప్రయాణికులు తడుస్తూ, బస్సుల కోసం ఓపెన్ ప్రదేశంలో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చలి, వర్షం, ఎండ అన్ని సీజన్లలోనూ ప్రజలు ఇలాంటి కష్టాలు అనుభవిస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి శాశ్వత బస్టాండ్ అవసరం చాలా కాలంగా ఉంది. వర్షం పడినా, ఎండకలిసినా ప్రయాణికులు రోడ్డు పక్కనే నిలబడి బస్సులు ఎక్కాల్సి వస్తోంది, అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు మంత్రి జూపల్లి కృష్ణారావు తక్షణమే జోక్యం చేసుకుని, బస్టాండ్ నిర్మాణ పనులను పూర్తి చేయించి ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధులతోనే పశువులకు గాలికుంటు వ్యాధి వ్యాపిస్తుంది



**చిన్నచింతకుంట, సూర్యన్యూస్:** సీజనల్ వైరస్‌వల్ల పశువులకు గాలికుంటు వ్యాధి వ్యాపిస్తుందని చిన్నచింతకుంట మండల పశువైద్యాధికారి రాధా సత్య తెలిపారు బుధవారం మండలంలోని అల్లిపూర్ మద్దూరు గ్రామాలలో ఆవులు 245 గేదెలు 171 వాటికి టీకాలు వేయడం జరిగిందని ఆమె తెలిపారు. మండల వ్యాప్తంగా నేటి నుంచి వచ్చేనెల 14వ,తేదీ వరకు పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలను అందించనున్నట్లు ఆమె తెలిపారు వైద్యాధికారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పశు సంపదను పెంచాలని సదుద్దేశంతో పశు వులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలను అందిస్తున్నట్లు, సీజనల్‌గా వైరస్ వల్ల గాలికుంటు వ్యాధి సోకుతుందని, దీంతో పాడి పశువులలో పాల దిగుబడి తగ్గుతుందని,ఈ వ్యాధి నివారణకు ఉచితంగా టీకాలు అన్ని గ్రామాలలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో అందించబడతాయని. మూడు నెలల పూర్తయిన పశువులకు లేగదూడలకు, గేదె పిల్లలకు కూడా ఈ టీకాలను అందిస్తామని, మండల వ్యాప్తంగా పాడి పశువులు ఆవులు, గేదెలుఉన్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి రవికుమార్ ఎల్ఎస్ఎ రాజు వైఎస్ ఆశన్న గోపాలమిత్రాలు ఫారుక్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## సామాను చెరువు కాపాడండి




**మాగనూర్ సూర్య న్యూస్ :** మండల కేంద్రంలోని సామాను చెరువు కొందురు అక్రమార్కులు ఆక్రమించుకోవడం పట్ల చెరువును కాపాడాలని రైతు సంఘం మండల అధ్యక్షులు బాలరాజు ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం సభ్యులు మాట్లాడుతూ 22 ఎకరాలలో విస్తరించి ఉన్న చెరువును కొందరు అక్రమార్కులు చెరువు పక్కల ఉన్నటువంటి భూమిని కబ్జా చేసుకుని అనుభవిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చెరువు సమీపంలో ఉన్న పంట పొలాలకు సాగునీరు సరిగా అందకపోవడం వలన పంట నష్టం వాటిల్లుతుందన్నారు. కాబట్టి వెంటనే కబ్జాకు గురైనా చెరువును సర్వే చేయించి కబ్జాదారులపై తగు చర్యలు తీసుకొని చెరువును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నరేష్, గోవింద్,మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలి...

### - బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్...



**మక్తల్ సూర్య న్యూస్ :** మాజీ శాసనసభ్యులు ఎర్ర శేఖర్ ఇసుక మాఫియా ను నడిపారా, రియల్ ఎస్టేట్ పేరుతో పేదల భూములు లాక్కున్నారా, జడ్చర్ల నియోజవర్గ ప్రజలను ఎప్పుడైనా భయభ్రాంతులకు గురి చేశారా, ప్రభుత్వ భూములను ఏమైనా లాక్కున్నారా మూడు దఫాలుగా జడ్చర్ల నియోజకవర్గం శాసనసభ్యులుగా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసిన గొప్ప నేతగా ఆయనకు పేరు ఉందని అలాంటి నేత బీసీ అయినందుకు అగ్రకుల అహంకారం తట్టుకోలేకపోతుందా ఆయన ఎక్కడ ఫ్యాక్షనిజం చేశారో మీపై ఎప్పుడు దాడి చేశారో రుజువు చేస్తారా అని జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి ని బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ నాయకులు ప్రశ్నించారు. మాజీ శాసనసభ్యులు ఎర్ర శేఖర్ పై ఆరోపణల ను వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని, డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలోని ఆరవ వార్డు చందాపూర్ లో బీసీ నాయకుల సమావేశంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్, హాజరై మాట్లాడుతూ... జడ్చర్ల నియోజకవర్గం మూడు దఫాలుగా శాసనసభ్యులుగా బాధ్యత వహించిన ఎర్ర శేఖర్, సంబంధ వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పని చేయడంతో పాటు ప్రభుత్వ ఆస్తులు ఆక్రమణలకు గురికాకుండా కాపాడారని ప్రజా సంక్షేమం కోసం పనిచేశారని తెలిపారు. తన స్వప్రయోజనం కోసం అధికారాన్ని వాడుకున్న దాఖా లాలు లేవని ఆయన ఫ్యాక్ష నిజం ఎక్కడచేశారో నిరూపించాలని డిమాండ్ చేశారు. జడ్చర్ల నియోజకవర్గం ప్రజల్లో అందరివాడిగా పేరుపొందిన గొప్ప ప్రజా నేత ఎర్ర శేఖర్ అని అన్నారు,ఎర్ర శేఖర్ ఫ్యాక్షనిస్టు అని అతను పార్టీలోకి వస్తే, తనకు ప్రాణ హాని ఉంటుందని అసత్య ఆరోపణలు చేయడం సమంజసం కాదని,ఏ రకంగానూ మీరు ఆయనకు సరికాదని ఇది రాజరిక వ్యవస్థ కాదని ప్రజాస్వామ్య దేశంలో ఇష్టం వచ్చిన పార్టీలో చేరే హక్కు ప్రతి పౌరుడికి ఉంటుందని అన్నారు. మీడియా ముందు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి బహిరంగంగ క్షమాపణ చెప్పాలని లే నియెడల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, సీరిపే రామ్, వెంకటేష్, నర్సిములు, ఆంజనేయులు గౌడ్, కొండప్ప,లక్ష్మణ్ యాదవ్, రాములు, రమేష్, చాపల లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## దీపావళిటపాసుల దుకాణదారులు విధిగా, ఫైర్ డిపార్ట్మెంట్, తహసిల్దార్ మరియు సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి లైసెన్స్ తీసుకోవాలి.

### - జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్




**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** దీపావళి పండుగ సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా ప్రజలకు మరియు టపాసులా దుకాణదారులకు జిల్లా ఎస్పీ యొక్క సూచనలు సలహాలు నాగర్‌కర్నూల్ జిల్లా నందు 4 మున్సిపాలిటీలు వున్నావనినాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి ఇట్టి నాలుగు పట్టణాలలో అదేవిధంగా అన్ని మండల్ హెడ్ క్వార్టర్లలో దీపావళి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసే టపాసుల దుకాణదారులు విధిగా, ఫైర్ డిపార్ట్మెంట్, తహసిల్దార్ మరియు సంబంధిత పోలీస్‌స్టేషన్ నుండి లైసెన్స్ తీసుకోవాలని టపాసుల దుకాణదారులు పట్టణాలలో ఎక్కువ సంఖ్యలో దుకాణాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే అట్టి వాటిని ఒకే ప్రదేశంలో ఉండేటట్లు చూసుకోవాలని దుకాణం ఏర్పాటు చేసుకున్న ప్రదేశంలో విధిగా నీళ్లు, ఇసుక మరియు ఏదైనా సంఘటన జరిగితే ఎలాంటి ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని దుకాణదారులు వారి యొక్క దుకాణాలను రద్దీ ప్రదేశాలలో గాని, ట్రాఫిక్ ఎక్కువ ఉండే ప్రదేశాల్లో గాని, పెట్రోల్ బంకులకు సమీపంలో గాని, ఎలక్ట్రిసిటీ వైర్ల కింద గాని ఏర్పాటు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు అదేవిధంగా దుకాణదారులు పోలీసు వారి సూచనలు పాటించకుండా దుకాణాలు ఏర్పాటు చేసుకొని టపాసులు విక్రయించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోబడునని తెలిపారు. దుకాణదారులు పోలీస్ వారికి మరియు ఫైర్ డిపార్ట్మెంట్ వారికి సహకరించి వారి యొక్క సూచనలు పాటిస్తూ ప్రశాంతం గా పండుగ జరుపుకోవాలని కోరారు. టపాసులు కాల్చే సమయంలో ప్రజలు తగు జాగ్రత్తలు వహిస్తూ అదేవిధంగా పిల్లలను పెద్దల సంరక్షణలో టపాసులు కాల్చే విధంగా చర్యలు తీసుకుని దీపావళి పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు.

## ప్రజలను గూడ్స్ వాహనాల్లో రవాణా చేస్తే కఠిన చర్యలు

### - టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రం, సత్యనారాయణ చౌరస్తాలో ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మికంగా వాహనాలు తనిఖీలు నిర్వహించగా పత్తి కూలీలను ఓవర్ లోడ్ తో, ఒకే వాహనంలో 40 మందికి పైగా తరలిస్తున్న 05 గూడ్స్ వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ గారు తెలిపారు. మళ్ళీ రిపీట్ అయితే వాహనాలను సీజ్ చేసి కోర్టులో సబ్మిట్ చేయాల్సి ఉంటుందని ఎస్ఐ హెచ్చరించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రవాణా చట్ట ప్రకారం గూడ్స్ వాహనాలు కేవలం సరుకుల రవాణా కోసమే ఉపయోగించాలి వాటిలో వ్యక్తులను, కూలీలను, చిన్నపిల్లలను రవాణా చేయడం నేరమని తెలిపారు. గూడ్స్ వాహనాల్లో ప్రయాణించడం వల్ల తీవ్ర ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువ ఉంటాయని తెలిపారు. వాహనదారులు, డ్రైవర్లు గూడ్స్ వాహనాల్లో వ్యక్తులను తీసుకెళ్లినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత వాహనం పై చర్యలు తీసుకొని వానాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజలు కూడా తమ ప్రాణాలను ముప్పుగా మారే ఈ విధానాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుసరించరాదని కోరారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు గౌరవించి సురక్షిత రవాణా కోసం బస్సులు, ఆటోలు, టాక్సీల వంటివి వాడాలి అని మీ ప్రాణాలు మీ చేతిలో ఉన్నాయి అని గుర్తుంచుకొని ప్రయాణం చేయాలని ఎస్ఐ తెలిపారు.

## జిల్లా ఆర్టిసి గౌరవఅధ్యక్షులుగా దారా భాస్కర్



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మహబూబ్ నగర్ టీజీఎస్ఆర్టీసీ ఎస్సీ,ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులుగా మండల పరిధిలోని పోమాల గ్రామానికి చెందిన,టిపిసిసి కో-ఆర్డినేటర్ ధారాభాస్కర్ ఎన్నికయ్యారు. బుధవారం టీజీఎస్ఆర్టీసీ ఎస్సీ,ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం సమావేశమైన సందర్భంగా,టిపిసిసి కో-ఆర్డినేటర్ దారా భాస్కర్ ను జిల్లా గౌరవ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ధారాభాస్కర్ మాట్లాడుతూ...నాపై నమ్మకంతో నన్ను జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలని,ఎస్సీ ఎస్టీ ఆర్టీసీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు,వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,సమస్యల పరిష్కార సాధనకై నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి,రీజినల్ సెక్రెటరీ ధార సుందర్,నాయకులు చంద్రయ్య,నరసింహ,కృష్ణ నాయక్,రామన్న,వెంకటయ్య,ప్రభాకర్ పాల్గొన్నారు. కాగా నూతన టీజీఎస్ఆర్టీసీ ఎస్సీ,ఎస్టి ఉద్యోగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ధారాభాస్కర్ కు మండలానికి చెందిన పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## ఇటికాల పురుషోత్తం కు ఘన సన్మానం.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ఇటికాల పురుషోత్తం కల్వకుర్తి పట్టణానికి వచ్చిన సందర్భంగా బుధవారం వైఆర్ఎం కళాశాల కరస్పాండెంట్ రాజేందర్,ప్రిన్సిపల్ సదానందం గౌడు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ పురుషోత్తం మాట్లాడుతూ ఉన్నత విద్యా రంగంలో సమూలంగా మార్పుకోసం ప్రభుత్వం అనేక సంస్కరణలకు పాటుపడుతుందని , విద్యార్థుల్లో చదువు, సామాజిక విలువలతో పాటుగా కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. సినిమాలు,సీరియల్స్, మాదక ద్రవ్యాల ప్రభావంతో విద్యార్థులు ప్రవర్తనలో మార్పులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యాలు అధ్యాపకులు, విద్యార్థులతో మంచి మార్పు కోసం సెమినార్స్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ హాజిపాషా ,ఎకనామిక్స్ లెక్చరర్ రామకృష్ణ, మాదిగ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఇంజమూరి భాస్కర్, నాగేష్ తదితరులు ఉన్నారు.

## ఆందోళన చేసిన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో గత కొన్ని రోజుల నుండి సరైన భోజనం అందించడం లేదని విద్యార్థులు బుధవారం పాఠశాల ముందు ఆందోళన చేపట్టారు. విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు ఏబీవీపీ నాయకులు మద్దతు తెలిపారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోవడం బాధాకరమని, అధికారుల పర్యవేక్షణ లోపమే అని ఆరోపించారు. దినసరి వర్కర్లు సమ్మెలో ఉన్నారనే సాకుతో విద్యార్థులకు భోజనం అందించకపోవడం సరికాదన్నారు.విద్యార్థులకు ఇబ్బందులకు కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ధర్నా వద్దకు అధికారులు చేరుకొని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ఆందోళన విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి నాయకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష : ఎస్సై మాధవరెడ్డి




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. బుధవారం ఎస్సై తెలిపిన వివరాలు కల్వకుర్తి మండలం ముకురాల గ్రామానికి చెందిన పరశు రాములు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడగా కల్వకుర్తి న్యాయమూర్తి కావ్య ముందు హాజరు పరిచినట్లు ఎస్సై పేర్కొన్నారు, న్యాయమూర్తి ఒకరోజు జైలు శిక్షతోపాటు 6 వందల జరిమానా విధించినట్లు ఎస్సై వెల్లడించారు, మద్యం తాగి వాహనాలు నడపరాదని కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మాధవరెడ్డి హెచ్చరించారు.

## శ్రీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన

**గోపాలపేట సూర్య :** మండల పరిధిలోని బుద్దారం శ్రీశ్రీ శ్రీ గండి గండి ఆంజనేయ స్వామి దేవాలయం సమీపంలో శ్రీ గణపతి నాగదేవతల విగ్రహ ప్రతిష్టాపన జరుగునని కార్యనిర్వాహకులుఒక ప్రకటనలు తెలిపారు 16న ప్రత్యేక పూజలు 17విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించబడును భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## వార్షిక తనిఖీలలో భాగంగా అయిజ పోలీస్ స్టేషన్ ను ఇన్స్పెక్షన్ చేసిన జిల్లా ఎస్పీ



**ఐజ సూర్య న్యూస్ :** పిర్యాదుదారుల నుండి వచ్చే పాజిటివ్ స్పందనే పోలీస్ పని తీరుకు నిదర్శనంగా నిలుస్తుందని ఆ దిశగా పోలీస్ అధికారులు, సిబ్బంది మరింత బాధ్యత తో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐ పి ఎస్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. అలాగే పోగొట్టుకున్న 10 సెల్ ఫోన్లు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా బాధితులకు అందజేసి, అయిజ పట్టణంలో ఏర్పాటు చేసిన 15 సి.సి. కెమెరాలను ప్రారంభించారు. వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ ఈ రోజు అయిజ పోలీసు స్టేషన్ ను సందర్శించి సిబ్బంది యూనిఫామ్ టర్న్ ఔట్, స్టేషన్ రికార్డ్స్, పరిసరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయిజ పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం స్టేషన్ పరిసరాల శుభ్రత, సిబ్బంది బ్యారక్స్, స్టేషన్ రికార్డుల మెంటేనేన్స్ ను పరిశీలించారు. సిబ్బంది కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేస్తూ కిట్ ఆర్టికల్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న స్వాధీనం చేసుకున్న/ కేసులో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ రికార్డు లను తనఖీ చేస్తూ ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేయాలని, ఆస్థి సంబంధిత నేరాలకు సంబంధించి, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పార్ట్స్ లు గా గుర్తించి, పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా నిఘా కట్టుదిట్టం చేయాలని సూచించారు. కర్ణాటక, ఆంధ్ర సరిహద్దు పోలీస్ స్టేషన్ గా ఉన్నందున ఎలాంటి ఇల్లీగల్ రవాణా జరుగకుండా చెక్ పోస్ట్ ల దగ్గర పటిష్ట నిఘా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ కు సూచించారు. రిసెప్షన్ సిబ్బంది స్టేషన్ కు వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ లో నమోదు చేయాలని, ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని అన్నారు. విపిఒ అధికారులు గ్రామాలపై పూర్తి అవగాహనా ఉండాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ ల పై నిఘా ఉంచాలని, మరియు గ్రామాలలో తిరుగుతూ ప్రజలతో మమేకం అవ్వాలని, తద్వారా గ్రామాలలో ఎలాంటి సమాచారం కావాల్సిన్న ముందస్తుగా తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. గ్రామాలలో అనుమానిత వ్యక్తులను పాపిలోన్ డివైస్ ను వినియోగించి, వేలిముద్రలను చెక్ చేస్తూ పాత నేరస్తులను గుర్తించాలని అన్నారు. నేరాల అదుపులో, జరిగిన నేరాలను ఛేదించడంలో ఉపయోగపడే సిసి కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరిస్తూ ప్రజలే స్వచ్ఛందంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. స్టేషన్ రికార్డులైన పార్ట్ 1 – 5 పెండింగ్ లేకుండా చూడాలని, సిబ్బందికి వర్టికల్ వారీగా విధులను కేటాయించాలని ఎస్. హెచ్.ఓ కు సూచించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు, సైబర్ నేరాల నివారణకు వివిధ స్కూల్స్ కళాశాలలు, పని ప్రదేశాలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు వాహనాల తనిఖీ నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలు పాటించని వాహణదారులపై చర్యలు తీసుకోవాలని, అనుమానిత వాహనాలను అదుపులోకి తీసుకోవాలని అన్నారు. బ్లూ కోల్ట్స్ సిబ్బంది ప్రతి పాయింట్ ను తనిఖీ చేయాలని, డైల్ –100 కాల్స్ కు త్వరితగతిన స్పందించాలని సూచించారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ అందుబాటులోకి తీసుకువచ్చిన సీసీటీఎన్ఎస్ – 2.0, పిటిషన్ మేనేజ్మెంట్ సిస్టమ్, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ, సీడీఆర్, సిఇఐఆర్ పోర్టల్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ ఓన్ కెమెరాల వంటి సాఫ్ట్వేర్ అప్లికేషన్లు నేరాల అదుపునకు, జరిగిన నేరాలను ఛేదించడానికి ఉపయోగకరంగా ఉన్నాయని, అన్ని అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, నేరాల నియంత్రణలో కీలకంగా వ్యవహించాలని సిబ్బందికి సూచించడం జరిగింది, ఇప్పుడు నేర్చుకున్న పని మీ సర్వీస్ మొత్తం ఉపయోగపడుతుందన్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేయాలని. ఎవరికీ కేటాయించిన విధులను వారు సక్రమంగా నిర్వర్తించినప్పుడే పోలీసు శాఖకు మంచి పేరు వస్తుందని అన్నారు. డ్యూటీ పరంగా లేదా వ్యకిగతంగా ఎలాంటి సమస్య ఉన్న నేరుగా నా దృష్టికి తీసుకురావొచ్చు అన్నారు. ఒకే చోట పని చేస్తున్నప్పుడు ఫ్రెండ్స్ లాగా కలిసి మెలిసి ఉండాలని, పాజిటివ్ ఆలోచనలతో పని చెయ్యాలని అన్నారు. ప్రజలు పోలీస్ యూనిఫామ్ కు ఎంతో గౌరవం ఇస్తారో అంతే గౌరవంతో బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. విధులను, పర్సనల్ లైఫ్ ను బాలన్స్ చేసుకొని ముందుకెళ్లాలని సూచించారు. ఈ తనిఖీలలో ఎస్పీ వెంబడి అదనపు. ఎస్పీ కె శంకర్, డి.ఎస్పీ మొగిలయ్య, శాంతినగర్ సిఐ టాటా బాబు, ఎస్సై శ్రీనివాసులు, తరుణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

## మిసైల్ మాన్ అబ్దుల్ కలాం జయంతి: పెద్దపొర్ల పాఠశాలలో ఘనంగా

**- విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు**



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధి పెద్దపొర్లలోని ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం భారత మాజీ రాష్ట్రపతి, మిసైల్ మాన్ డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింగప్ప మాట్లాడుతూ, డాక్టర్ కలాం గారు శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా భారతదేశానికి అపార సేవలు అందించారు. అగ్ని, ఆకాష్, పృథ్వి, త్రిశూల్, నాగ్ మిసైల్‌ల రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. ఆయన భారతదేశాన్ని ప్రపంచ అగ్రశ్రేణి దేశాల సరసన నిలబెట్టారు అని తెలిపారు. అతని జీవితాన్ని విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా చూపుతూ, కలలు కనండి ు వాటిని సాకారం చేసుకోండి. కల అంటే నిద్రలో వస్తుందనేది కాదు, నిద్ర లేకుండా చేసేది అని ప్రధానోపాధ్యాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, రాజశ్రీ, అశోక్, శారద, అలాగే విద్యార్థులు పాల్గొన్నారు.

## నిలిపివేసిన ఆర్టీసి బస్సులను వెంటనే నడిపించాలి విద్యార్థి సంఘాల డిమాండ్.




**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లాలోని అన్ని గ్రామాలకు బస్సులను నిలిపి వేయడంతో బస్సు డిపో ఇన్చార్జ్ అయిన ఎస్ ఐ అలివేలమ్మతో విద్యార్థి సంఘాలు ఎస్ ఎఫ్ ఐ,పిడి ఎస్ యు నాయకులు వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా పిడి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్,ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి పవన్ మాట్లాడు తూ బస్సులను నిలిపివే యడం సరైనది కాదని అన్నారు. దానివల్ల విద్యార్థు లు చాలా ఇబ్బందికి గురవు తున్నారని దాదాపు తమ గ్రామాల నుండి 2,3 కిలోమీటర్లు నడిచి ఆటోలకు వస్తున్నారని అన్నారు.ఆర్టీసీ లాభాల కోసం మాత్రమే ఆలో చించకుండా జిల్లా కేంద్రంలోకి చదువుకోవడం కోసం వస్తు న్న విద్యార్థుల గురించి కూడా ఆలోచించాలని అన్నారు. ఒకపక్క విద్యారంగంలో ప్రభు త్వ రంగం వెనుక పడుతూ ఉంటే దానికి ముఖ్య కారణం ఆయా గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేనందు వలన చాలామంది విద్యార్థు లు మధ్యలోనే చదువు ఆపే స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఉన్న గ్రామాలకు కూడా ఆర్టీసీ బస్సులను టైంకి నడిపించకపోవడం అలాగే ఎప్పుడు పడితే అప్పుడు నిలిపివేయడం వల్ల విద్యార్థులు పై చదువుల కోసం నారాయణపేట జిల్లా కేంద్రానికి రావడంలో ఇబ్బందికి గురవుతున్నారని అన్నారు. ఈ విషయం ప్రతి సారి ఆర్టీసి డిపో అధికారు లకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా విద్యా ర్థులతో ఆటలాడుతున్నారనీ ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పుడు కూడా ఆర్టీసీ బస్సు లను నిలవడంతో వారు వాగ్వాదానికి దిగారు. అలాగే నిలిపి వేసిన ఆర్టీసీ బస్సు లను వెంటనే నడిపించాలని అన్నారు. ఒకవేళ లేనిచో అన్ని గ్రామాల్లోనీ విద్యార్థు లతో కలిసి ఆర్టీసీ డిపో ముందు అలాగే రోడ్ల పైన ధర్నాలు చేపడతామని,ఆర్టీసీ బస్సులను అన్నిటిని నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి మహేష్,జిల్లా అధ్యక్షుడు భాను, జిల్లా నాయకులు సురేష్, నాయ కులు కార్తీక్,సురేష్, అనిల్ తో పాటు మిగతా నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి గవాయిపై దాడికి తీవ్ర ఖండన కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు



**మదనాపురం సూర్య:** ప్రజాస్వామ్య భారత దేశంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు అన్నారు. మదనపురం మండల కమిటీ ఆధ్వర్యంలో జస్టిస్ బిఆర్ గవాయ్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం తెలపి మాట్లాడారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని భారత ప్రధాన న్యాయమూర్తి పై బూటుతో మతోన్మాద న్యాయవాది దాడి చేయడం దేశ చరిత్రలో ఒక చీకటి రోజన్నారు. ఇది రాజ్యాంగ వ్యవస్థ పై జరిగిన దాడి అని నిందితుడు రాకేష్ కిషోర్‌ను వెంటనే న్యాయవాద వృత్తి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయన వెనుక ఉన్న ఆర్ఎస్ఎస్ సంఘ్ పరివార్ శక్తులను బయటపెట్టాలన్నారు. స్వతంత్ర న్యాయ వ్యవస్థను దెబ్బతీయాలని కుట్రగా సనాతన ధర్మం పేరుతో హింసలు చేయడం మతోన్మాదాన్ని ప్రోత్సహించినట్టు అవుతుందన్నారు. భారత రాజ్యాంగం కంటే ఈ దేశంలో మరే ధర్మం గొప్పది కాదన్నారు. న్యాయవ్యవస్థ పై జరిగిన దాడి సాధారణ విషయం కాదన్నారు.ప్రజాస్వామ్య లౌకిక తత్వం పై దాడి షెడ్యూల్, క్యాస్ట్ మేధావి జస్టిస్ విఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ గా ఉండటం బిజెపి ప్రభుత్వానికి జీర్ణం కావడం లేదన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు మొగిలి,వెంకటేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ సుందరీకరణ పనుల ప్రారంభోత్సవానికి ఏర్పాట్ల పరిశీలన



**మక్తల్ సూర్య న్యూస్ :** పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద ట్యాంక్ బండ్ సుందరీకరణ, అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి సంబంధించి ఏర్పాట్ల ను అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఏ.రవికుమార్ వాకిటి శ్యామ్, హనుమంతు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంజనేయులు,కావాలి రాజేందర్, దండు రాము పరిశీలించారు, దాదాపు మూడు కోట్ల 70 లక్షల నిధులతో ట్యాంక్ బండ్ సుందరీకరణ అభివృద్ధి పనులను ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించనుండగా... రాష్ట్ర పాడి పశుసంవర్ధక, క్రీడా యువజన, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో పనులు చేపట్టనున్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి ఏర్పాట్లను మున్సిపల్ ఏఈ నాగ శివ, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.పట్టణ శివారులోని మినీ ట్యాంక్ బండ్ ను అభివృద్ధిపరిచి పర్యాటకపరంగా అత్యున్నత స్థాయిలో నిలిపే విధంగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిధిలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## సీఎం సహాయ నిధి నిరుపేదల పాలిట వరం: ఎమ్మెల్యే బండ్ల మోహన్ రెడ్డి



**మల్దకల్ సూర్య న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా మల్దకల్ మండలం పరిధిలోని ఎల్కూర్, మల్లెం దొడ్డి గ్రామానికి చెందిన శివానందం బదేన్నకు తెలుగు గోవిందమ్మ,%ష%/0 లక్ష్మన్న చికిత్స నిమిత్తం సీఎం సహాయంనిధి క్రింద 7,000, 6500 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు వెంకటన్న, నరసింహారెడ్డి, చంద్రశేఖర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2019 నుండే గృహాలకు సెల్ఫ్ అసెస్మెంట్ చేసుకునే వెసులుబాటు ఉంది.

**- వైఆర్ఆర్ కాంప్లెక్స్ కు నోటీసులు జారీ.**

**- అసెస్మెంట్ లో తప్పుడు కొలతలు ఇస్తే 25 రెట్లు పెనాల్టీ విధిస్తాం.**

**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్.**




**కల్వకుర్తి సూర్యన్యూస్:** 2019 మున్సిపల్ చట్ట ప్రకారం గృహాలు, వ్యాపార సముదాయాలు నిర్మించుకున్నటువంటి వ్యక్తులకు ప్రతి మున్సిపాలిటీలో 2019 నుండే సెల్ఫ్ అసెస్మెంట్ చేసుకునే వెసులుబాటు ఉందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. బుధవారం పుర కార్యాలయంలోని ఆయన చాంబర్ లో కమిషనర్ మాట్లాడుతూ సెల్ఫు అసెస్మెంట్ సిస్టం ద్వారా ఇంటి నెంబర్ ను పొందవచ్చని కమిషనర్ తెలిపారు, పర్మిషన్ డాక్యుమెంటు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంటు, కొలతలు, బిల్డింగ్ ఫొటోస్ తో సహా ప్రాపర్ గా మెజర్మెంట్ చేసుకొని టాక్సీ ఫిక్స్ చేసుకుంటే ఆన్లైన్లోనే ఆటోమేటిక్ గా కమిషనర్ లాగిన్ లోకి వస్తుందని ఆయన తెలిపారు, అట్టి ఫైల్ ను ఆర్ఐ, ఆర్ఓ లాగిన్ లో ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి ఇంటి నెంబర్ ఇవ్వడం జరుగుతుందని కమిషనర్ పేర్కొన్నారు, మీరేమైనా కావాలని డాక్యుమెంట్లు ప్రాపర్ గా అప్లోడ్ చేయకున్నా, కొలతలు ఎక్కువ ఉండి తక్కువ చూపించిన క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు డీవేషన్ కనిపిస్తే 25 రెట్లు పెనాల్టీ విధించే అవకాశం ఉందని కమిషనర్ మహమ్మద్ షేక్ పేర్కొన్నారు, కాబట్టి పట్టణ ప్రజలు సొంతంగా డీవేషన్ లో ఎటువంటి అవకతవకలు లేకుండా డాక్యుమెంట్స్ ప్రకారం ప్రాపర్ గా కొలతలు చేసుకొని, ఆన్లైన్ లో అప్లై చేసుకుని మున్సిపల్ నుండి పర్మిషన్ పొందవచ్చని కమిషనర్ చెప్పారు, పట్టణ ప్రజలు తెలియకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని కమిషనర్ సూచించారు, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, అదేవిధంగా వైఆర్ఆర్ కాంప్లెక్స్ కు అసెస్మెంట్ కాలేదని పత్రికల్లో వార్తలు వస్తున్నాయని కమిషనర్ పేర్కొన్నారు, వైఆర్ఆర్ కాంప్లెక్స్ కు, వ్యాపార సముదాయాలకు వారం రోజుల్లో సెల్ఫ్ అసెస్మెంట్ చేసుకోవాలని నోటీసులు జారీ చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు, లేనియెడల వైఆర్ఆర్ కాంప్లెక్స్ పై మున్సిపల్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని కమిషనర్ మహమ్మద్ షేక్ హెచ్చరించారు.

## పేటను ప్రశాంత వాతావరణంలో ఉంచుదాం

**- సమస్యలు తెలుసుకోవడానికి డయల్ ఎస్పి నిర్వహిస్తా**

**- జిల్లా మీడియా ప్రతినిధుల సమావేశంలో ఎస్పి.డాక్టర్ జి. వినీత్**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నారాయణపేట జిల్లాను ప్రశాంత వాతావర ణంలో ఉంచుదాం అని జిల్లా ఎస్పి.డాక్టర్ జి.వినీత్ అన్నారు. బుధవారం ఆయన జిల్లా మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ కార్యక్రమంలో మాట్లా డారు. జిల్లా ప్రజలభద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ డ్రగ్స్ ఫ్రీ నారాయణపేట" లక్ష్యంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై కఠిన చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. కమ్యూనల్ గొడవలు జరగకుండా ముంద స్తు చర్యలు తీసుకుంటు న్నామని అన్నారు.సివిల్ తగాదాలలో పోలీసు జోక్యం లేకుండా న్యాయపరమైన పరి ష్కారాలకే ప్రాధాన్యం ఇస్తా మని పేర్కొన్నారు.జిల్లాలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా ట్రాఫిక్ సిబ్బంది నియామకం చేయడంతో పాటు నూతన సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేస్తు న్నట్లు తెలిపారు. మైనర్ డ్రై వింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్‌లను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడు తున్నామని వివరించారు. రాత్రి పూట పెట్రోలింగ్‌ను బలోపేతం చేసిదొంగత నాలను నిర్మూలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో శాశ్వత బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం ద్వారా చట్టవిరుద్ధ రవాణాపై పట్టు సాధిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజాసమస్యలు తెలుసుకోవడా నికిడయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం చేపట్టబోతు న్నామని జిల్లా పరిధిలో క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకోవ డానికి త్వరలో ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.ప్రజలు పోలీ సు విభాగానికి సహకరించా లని, ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనించిన వెంట నే 100 నంబర్‌కు సమాచా రం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.




## బాలిక జూనియర్ షూటింగ్ బాల్‌లో జాతీయ స్థాయి ఎంపిక



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 22 నుండి 24 వరకు మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు లో జరిగిన 44వ జూనియర్ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో, నారాయణపేట జిల్లా, ఊట్కూర్ సోషల్ వెల్‌ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న వి. దీపిక, నారాయణపేట జట్టు తరఫున ఆడి, 4వ స్థానాన్ని దక్కించుకున్నారు. ఈ ఘన విజయంతో జాతీయ స్థాయి జూనియర్ బాలికల షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన వి. దీపికను బుధవారం మక్తల్ (ఊట్కూర్) బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ మంజుల మరియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. గోపాలం ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపల్ మంజుల మాట్లాడుతూ, మా పాఠశాల బాలికలు జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొనడంలో ఎంతో కృషి చేశారు. కోచ్ బి. గోపాలం, పీ.ఇ.టి. లావణ్యలను కూడా అభినందిస్తున్నాం. పాఠశాల నుండి అన్ని విధమైన సహకారాన్ని అందిస్తాము, అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. గోపాలం బాలికలకు స్ఫూర్తి ఇచ్చారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుంది. స్పోర్ట్స్ కోటా సర్టిఫికెట్ల ద్వారా ఉద్యోగాలు, పై చదువులు సులభంగా సాధించవచ్చు. కష్టపడి, ఇష్టపడి చదివి, క్రీడల్లో రాణించాలని తాము ఆశిస్తున్నాము, అన్నారు. అంతేకాక, రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్‌లో పాల్గొన్న కళ్యాణి, దీపిక, హేమలత, రాణి, నవనీత, లక్ష్మి ప్రియ, నీరజలకు సర్టిఫికెట్లు అందజేయబడ్డాయి. అలాగే, హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొన్న తేజస్విని, బ్లెస్సీలను సన్మానించి సర్టిఫికెట్లు ఇచ్చారు. జాతీయస్థాయి క్రీడల్లో పాల్గొనుటకు కృషిచేసిన కోచ్ బి. గోపాలం, పీ.ఇ.టి. లావణ్యలను కూడా ప్రిన్సిపాల్ ఘనంగా సన్మానించారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారిణులను పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినులు అభినందించారు.

## పశువులకు సకాలంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట జిల్లాలోని అన్ని గ్రామాలలో నిర్ణీత షెడ్యూలు ప్రకారం పశు వులకు సకాలంలో గాలికుం టు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించా రు. జిల్లా కేంద్రంలోని బాహర్ పేటలో బుధవారం పశుసంవ ర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పా టు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. పశు వులకు వేసే టీకాల కార్యక్ర మాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడు తూ కేంద్రం ప్రభుత్వం ఇటీవ లే ధన్ ధాన్య కృషి యోజన పథకాన్ని ప్రారంభించిందని, ఆ పథకం కింద రాష్ట్రంలోనీ నాలుగు జిల్లాలు జనగా మా,నాగర్ కర్నూల్, గద్వాల తో పాటు నారాయణపేట జిల్లాను కూడా ఎంపిక చేసిం దని గుర్తు చేశారు. అయితే ఆ పథకంలో వ్యవసాయ అను బంధ శాఖలతో పాటు పశు సంవర్ధక, డైరీ, ఫిషరీస్, 11 అనుబంధ శాఖలలోని పారా మీటర్స్‌ల అభివృద్ధి చేయ డం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగానే పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబి రాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. దాదాపు లక్ష టీకా ల డోసులు అందుబాటులో ఉన్నాయని, జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశువులకు టీకా లు వేయించాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఆర్ .సదాశివారెడ్డి, పశువైద్యాధికారి, అనిరుద్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## పియు స్నాతకోత్సవం ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ జానకి

### - గవర్నర్ రాక సందర్భంగా భద్రతా ఏర్పాట్లు



**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** ఈరోజు పాలమూరు విశ్వవిద్యాల యంలో జరిగే నాలుగవ స్నాతకోత్సవానికి ఏర్పాట్లలో భాగంగా బుధవారం మహబూబ్నగర్ జిల్లాఎస్పీ డి. జానకి, రిజిస్ట్రార్ పాలమూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ పి రమేష్ బాబు, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె ప్రవీణ స్నాతకోత్సవంలో జరిగే సెంట్రల్ లైబ్రరీ పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ డి జానకి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ గారి మినిట్ టూ మినిట్ ప్రోగ్రాము ఉంది కాబట్టి అన్ని ప్రాంతాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ రత్నం ,డైరెక్టర్ ఎస్సీ ఎస్టీ సెల్ పాలమూరు విశ్వవిద్యాలయం డాక్టర్ నాగం కుమారస్వామి ,పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మహబూబ్నగర్ జిల్లా శ్రీనివాస్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నుర్జహన్ ,యూనివర్సిటీ పీజీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి ,డాక్టర్ రాజశేఖర్, మహబూబ్నగర్ జిల్లా డీఎస్పీ వెంకటేశ్వర్లు ,సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్ ,జిల్లా పోలీసు సిబ్బంది పాలమూరు యూనివర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే ప్రచారం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌కు ప్రజలు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్లో హబీబ్ ఫాతిమా నగర్ లోని 102 ,103 ,104, బూతు నెంబర్లో ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వెయ్యాలని ప్రజలను మాజీ ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తలాబాదు మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి, ఖాజీపూర్ మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, రవి శ్రీనివాస్ రెడ్డి, అమ్మ కొల్ల శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య యాదవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

### - అండర్ 14.17 కోకో. వాలీబాల్. కబడ్డీ. వాలీబాల్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్:** అండర్ 14, అండర్ 17 బాల, బాలికలకు నిర్వహించే ఖోఖో, కబాడీ, వాలీబాల్ చెస్ అథ్లెటిక్స్ క్రీడలను బుధవారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు అనంతరం ఒలంపిక్ జ్యోతి ప్రజ్వలన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 15 మండలాల నుంచి క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి విజేతలుగా నిలవాలని ఎమ్మెల్యే సూచించారు ఆటల్లో గెలుపు ఓటములు సహజమని ఓటమి చెందిన విద్యార్థులు మరోసారి ప్రయత్నం చేసి విజయం సాధించేందుకు పట్టుదలతో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు మన రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ఇదే గ్రౌండ్లో తన ఆటపాటలు ఆడారని అలాంటి ఈ క్రీడా ప్రాంగణాన్ని నేడుఎంతో అత్యాధునిక క్రీడా ప్రాంగణంగా తీర్చిదిద్దేందుకు తాను 50 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు అదేవిధంగా ఇదే ఆవరణలో 15 కోట్ల రూపాయలతో జిమ్ము స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసినట్టు ఆయన పేర్కొన్నారు శ్రీనివాసపురం శివారు 55వ సర్వే నెంబర్లు క్రీడా పాఠశాల నిర్మించుకునేందుకు సైతం ఎమ్మెల్యేగా తాను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్గా శివసేన రెడ్డి, రాష్ట్ర క్రీడల శాఖ మంత్రిగా వాకిటి శ్రీహరి అభ్యర్థుల మేరకు క్రీడా పాఠశాల మంజూరు అయినట్లు ఎమ్మెల్యే తెలిపారు వనపర్తిలో క్రికెట్ మైదాన నిర్మాణానికి సైతం అనుమతులు ఉన్నాయని త్వరలోనే వాటి పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపైను ప్రత్యేక దృష్టి సారిస్తే దేశ విదేశాల్లోనూ మన వనపర్తి ప్రతిభను చాటి చెప్పిన వారవుతారని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వసతి గృహాల్లో కాస్మోటిక్ ఛార్జీలను పెంచిందని అదేవిధంగా నాణ్యమైన ఆహారాన్ని అందించేందుకు తాను సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు విద్యార్థులు ఆధునిక సమాజ పోకడలకు వెళ్లకుండా మొబైల్ ఫోన్ మత్తులో పడకుండా వారి వారి గోల్స్ ను రీచ్ అయ్యే విధంగా ఉండాలని ఆయన అన్నారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, విద్యాశాఖ అధికారులు ఆయా మండలాల క్రీడా ఉపాధ్యాయులు, విద్యార్థులు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ భూమి సాగుకు వేలం పాట

### - దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మదనీశ్వర్ రెడ్డి
### - ఆంజనేయ స్వామి టెంపుల్‌కు సంవత్సరానికి 4 లక్షల 17వేల ఆదాయం





**పెబ్బేరు సూర్యన్యూస్:** పెబ్బేరుమండలం తిప్పాయపల్లి గ్రామంలో అంజనేయ స్వామి దేవాలయా భూమి సర్వే నెంబర్ 322లో 11.02 ఎకరాలు, సర్వేనెంబర్ 323/1 లో 12.03 మొత్తం 23 ఎకరాల 05 కుంటల భూమి ఉన్నప్పటికీ సరైన ఆదాయం లేక తిరుప్పాయిపల్లి ఆంజనేయస్వామి గుడిలో ధూప దీప నైవేద్యాలకు, ఆలయ పూజారికి ఆదాయం లేక. పూజలు పునస్కారాలు కొనసాగ లేకపోయేవి. బుధవారం గ్రామస్తుల పట్టుదలతో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్. మదనీశ్వర్ రెడ్డి. ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ. ఎండోమెంట్. ఆఫీసర్ ఆంజనేయులు సత్య చంద్ర రెడ్డి. ఆధ్వర్యంలో భూమి కౌలుకు పాట పాడారు ఈ సంవత్సరం మొత్తం 23 ఎకరాల ఐదు గంటల భూమిని రెండు సంవత్సరాల గాను బహిరంగ వేలం నిర్వహించగా సంవత్సరానికి నాలుగు లక్షల పదిహేడు వేల రూపాయలకు కౌలుకు కొంతమంది రైతులు పాట పాడారు. తిరిగి 2026- 27 సంవత్సరాల కూడా నాలుగు లక్షల పదిహేడు వేల రూపాయలు చెల్లించాల్సి ఉందని దేవాదాయ శాఖ అధికారులు స్పష్టం చేశారు. గ్రామస్తులు మజ్జిగ రాముడు. ఉప్పరి రామరాజు తోపాటు 8 మంది కౌలు పాట పడి దక్కించుకున్నారు. వేలం నిర్వహణలో ఎలాంటి గొడవలకు తావు లేకుండా పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి. కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ప్రశాంతమైన వాతావరణంలో వేల%శీ% పాట నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. మహేశ్వర్ రెడ్డి .వీరస్వామి. ఎల్ల స్వామి. శ్రీనివాసులు. రాముడు . తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## దుండగులను కఠినంగా శిక్షించాలి

### -మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండలపరిధిలోని ఆలేరు గ్రామ శివాలయంలో ఇటీవల దుండగులు ప్రవేశించి శివలింగాన్ని పక్కకు తొలగించడం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుడిమాండ్ చేశారు, బుధవారం ఆలేరు శివాలయాన్ని సందర్శిం చారు, సంఘటనపై గ్రామస్తులతో ఆరాతీశారు,మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందువులు ఏకం కావాలని, శివలింగ విగ్రహాన్ని పునప్రతిష్టించాలని గ్రామస్తులను కోరారు, ఈ సందర్భంగా బిజెపి, ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ తదితర సంస్థల బిజెపి మండల అధ్యక్షులు చిన్నారెడ్డి నాయకులు, గ్రామస్తులు మాజీ ఎంపిటిసి ఈశ్వరయ్య శీను కృష్ణ రవి రవీంద్రావు నాయకులు నరేందర్ సుధాకర్ రెడ్డి బాబు సాగర్ అనిల్ రావు కృష్ణయ్య శివయ్య గౌడ్ రాజ వర్ధన్ రెడ్డి వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,

నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,

జోగులాంబగద్వాల జిల్లా : ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757